వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 19, మార్చి 2025 | 16 పేజీలు

## కృత్రిమ మేధ ద్వారా మెరుగైన విద్యాబోధన



10లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

## మండుటెండలోనే ఉపాధి పనులు

2లో..



- పనిప్రదేశాల్లో సౌకర్యాలు నిల్
- అడ్రస్‌లేని మెడికల్‌కిట్స్, తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్‌ప్యాకెట్లు
- నిలిచిన అలవెన్స్‌లు
- ఉపాధి కూలీలకు తప్పని ఇబ్బందులు

# నిబంధనలు బేఖాతర్..!



బచ్చన్నపేట, మార్చి18 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకంతో గ్రామాలలో ఉపాధికరువైనవారికి ఉపాధిని కల్పిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయాల్సిప్రభుత్వాలు వారికి చెల్లించాల్సిన అలవెన్స్‌లు చెల్లించకుండా పనిచేసే ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధికూలీలకు మాత్రం ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో మండుటెండల్లోసైతం తాగునీరు సైతం దిక్కులేని దౌర్భాగ్యపరిస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌ను 2021 నుంచి అమలు చేస్తున్న విషయం విదితమే. అప్పటి నుంచి ఉపాధి పనులకు సంబంధించి నిబంధనలలో అనేక మార్పులు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వేసవిలో ఇచ్చే అలవెన్సులతోపాటు ఇతర సౌకర్యాలకు కోత విధించారు. రెండు వారాలుగా వేసవి నేపథ్యంలో ఉదయం 8గంటలకు సూర్యుడు తన ప్రతాపం చూపుతున్న విషయం విదితమే.

## బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న

2లో..



# ముఠా అరెస్ట్

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త : వరంగల్ నగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మీల్స్‌కాలనీ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



2లో..

- ఒక మోటార్‌ను ప్రారంభించనున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

## నేడే దేవన్నపేట

# పంప్‌హౌస్ ప్రారంభం

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త: దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా దేవన్నపేటలో కట్టిన పంప్‌హౌస్‌లో ఒక మోటార్‌ను ఇవాళ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో అధికారులు ఆ మోటార్‌ను సిద్ధం చేశారు. అయితే ఏదైనా ప్రమాదం జరిగితే రక్షణ చర్యలు తీసుకోవడం కష్టమని, అందువల్ల పైపులను సిమెంట్‌తో కేసింగ్ చేయాలని నిపుణులు సిఫారసు చేశారు. అత్యంత లోతులో పంప్‌హౌస్ ఉండటంతో వాల్వ్‌లో ఏవైనా సమస్యలు వచ్చి.. నీరు వెనక్కి తన్నితే పంప్‌హౌస్ మొత్తం దెబ్బతింటుందని, అందులో పనిచేసే ఉద్యోగులు బతికి బట్టకట్టే అవకాశాల్లేవన్న హెచ్చరికలతో గత రెండు నెలలుగా సిమెంట్ కేసింగ్ పనులు జరుగుతున్నాయి. తాజాగా యాసంగిలో దేవాదుల కింద నీటి విడుదల కీలకం కావడంతో ఒక్క మోటార్‌నైనా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# నిబంధనలు బేఖాతర్..!

**మొదటిపేజీ తరువాయి**

అలాంటి మండుటెండల్లోనే ఉపాధిహామీ కూలీలు పని చేయాల్సి న పరిస్థితి నెలకొంటోంది. కూలీలు ఎండ బారిన పడి అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు ఉన్నాయి. జిల్లాలో ఎండల తీవ్రతను బట్టి ఉపాధిహామీ కూలీలకు పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. వేసవి నేపథ్యంలో కనీసం టెంట్లు, తాగడానికి మంచి నీటి వసతిని కూడా కల్పించడం లేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు సైతం ఇంటి వద్ద నుంచి వెంటతెచ్చుకోమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం నెరవేర్చడం లేదు. బచ్చన్నపేట మండల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా మండలాల్లో 11,427జాబ్‌కార్డులు ఉన్నాయి. వీరిలో 7,583 మాత్రమే యాక్టివ్ వర్కర్స్ జాబితాలో ఉన్నారు. వీరందరికీ పని దినాలు కల్పించడమే లక్ష్యంగా డ్వామా విభాగం లక్ష్యాలను పెట్టుకొని ఉపాధి హామీ పనులను చేయిస్తోంది. కానీ ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతోంది. ఉదయం 8గంటలకే ఎండలు విపరీతంగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇతరత్రా పనులు చేసేందుకు బయటకు వెళ్లాలనుకున్న వారు 10గంటలలోపు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు.

**నిబంధనలు బేఖాతరు..:**

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అధికారులు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. కూలీలకు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ కిట్లు, తాగునీరు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి. కానీ జిల్లాలో ఎక్కడా ఐదేళ్ల కాలంగా ఈ సౌకర్యాలు కల్పించడంలేదు. దీంతో ప్రతీసంవత్సరం 44, 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతల్లోను కూలీలు ఉపాధి పనులు చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. నీడ సౌకర్యం లేకపోవడంతో కూలీలు చెట్ల కిందనే సేదతీరుతున్నారు. గతంలో వేసవిలో కొందరు కూలీలు వడదెబ్బతో తీవ్రఅస్వస్థతకు గురైన, మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. ఉదయం 8గంటలలోపే పనులకు వెళ్లే ఉపాధిహామీ కూలీలు మధ్యాహ్నం 12గంటల వరకు పనులు ముగించుకుని ఇంటికి వస్తుంటారు. కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తమతో పాటు సీసాల్లో నీరు తీసుకువెళ్తుంటారు. పనులకు ఉపయోగించే పలుగు, పార, మంచినీటికి రోజువారీ అలవెన్సు లు చెల్లిస్తున్నామని చెబుతున్నా అవి కూడా సకాలంలో అందిన సందర్భాలు లేవు. ఈ ఏడాది రికార్డుస్థాయిలో ఎండలు మండిపోతాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు ఈసారైనా పనిప్రదేశాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని ఉపాధిహామీ కూలీలు కోరుతున్నారు.

**నిరాశలో కూలీలు..:**

2022లో ఉపాధిహామీ పనులు చేసే కూలీలకు కేంద్రం 12రూపాయలు పెంచింది. 2023లో 15రూపాయలు అదనంగా చెల్లించారు. గతేడాది 28రూపాయలు పెంచగా కనీస వేతనం 300రూపాయలకు చేరింది. అయినా కూలీలు నిరాశతో ఉన్నారు. గతంలో ఫిబ్రవరి నుంచి జూన్ వరకు దినసరి కూలీతో పాటు వేసవి భత్యం చెల్లించేవారు. ఆ సమయంలో 15నుంచి 30శాతం వరకు అధికంగా ఉండేది. రెండేళ్ల నుంచి దీనిని తొలగించారు. పలుగు, పార భత్యాలు కూడా వారానికి ఒకసారి చెల్లించేవారు. దానిని కూడా నిలిపివేశారు.

**ఉపాధి కూలీలకు తప్పని ఇబ్బందులు..:**

ఉపాధిహామీ పనులు చేసేచోట నీడ వసతి, నీటి సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎర్రటి ఎండలో పని చేసిన కూలీలు కొద్ది సేపైనా సేద తీరడానికి టెంట్లు వేయాల్సి ఉంది. కానీ ఎక్కడ టెంట్లు వేయకపోవడంతో కూలీలకు స్థానికంగా నిలువ నీడ కరువవుతోంది. చెట్ల కిందికి వెళ్లి సేద తీరుతున్నారు. పని చేసే చోట నీటి సౌకర్యం లేక ఎండలకు వేడిగా అవుతోంది. దీంతో ఆ నీటిని తాగలేకపోతున్నారు. ఎండదెబ్బ తగిలి స్థానికంగా స్పృహ కోల్పోతే ప్రథమ చికిత్సకై ఫస్ట్ ఎయిడ్ కిట్లు కూడా ఉండడం లేదు. నీటితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాల్సి న అవసరం ఉంది. అధికారులు నీడ, నీటి వసతితో పాటు ఫస్ట్‌ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని కూలీలు కోరుతున్నారు.

**వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : డాక్టర్ శ్రీనివాస్**

ఎండాకాలం కూలీలు వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, తప్పనిసరిగా జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అందుకే కూలీలు ఉదయం 11 గంటల వరకు పనులు ముగించుకోవాలి. తలకు ఎండ తగలకుండా టవల్ చుట్టుకోవాలని, నిమ్మరసం, మజ్జిగ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని, తెల్లటి కాటన్ దుస్తులు వేసుకోవాలి. ఎండకు వడదెబ్బకు గురైతే ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

**మెడికల్ కిట్లు అందజేస్తాం : ఏపీఎం క్రిష్ణ**

ఉపాధిహామీ కూలీలకు తాగునీరు సరఫరా చేసే బాధ్యత గ్రామ పంచాయతీలకు అప్పగించింది. పని ప్రదేశంలో నీడకోసం ఏర్పాటు చేసే టెంట్లను ప్రభుత్వం నిలిపి వేసింది. పని ప్రదేశంలో మెడికల్ కిట్లను అందుబాటులో ఉండే విధంగా చూస్తాం. ప్రథమ చికిత్సకు అవసరమయ్యే సామాగ్రిని అందిస్తాం. ఎండల నుంచి రక్షణ కల్పించడానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తాం.







# నేడే దేవన్నపేట పంప్‌హౌస్ ప్రారంభం



**మొదటిపేజీ తరువాయి**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ఎత్తిపోతల పథకాల సలహాదారుడు పెంటారెడ్డితో పాటు అధికారులంతా వారం రోజులుగా అక్కడే మకాం వేసి... మోటార్‌ను సిద్ధం చేసే పనిలో పడ్డారు. ఒక్కోటి 30 మెగావాట్ల సామర్థ్యం గల మూడు మోటార్లు దేవన్నపేటలో ఉన్నాయి. ఒక్కో మోటార్ 600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయనుంది. దేవాదుల ఎత్తిపోతల పథకం నిర్వహణ చూసే సంస్థకు చెందిన కార్మికులు నెల రోజుల పాటు సమ్మె చేయడంతో ఈ పథకంలోని పలు రిజర్వాయర్లలో నీటి కష్టాలు మొదలయ్యాయి. దేవన్నపేటలో ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన ఒక మోటార్‌ను సిద్ధం చేస్తుండగా... మూడు మోటార్లు సిద్ధమైతే 1,800 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయనున్నారు. ఈ ప్రాజెక్టు కింద 5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా.. యాసంగిలో 1.90 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. పంటలు కీలక దశలో ఉండటంతో దేవన్నపేట పంప్‌హౌస్‌ను ఏ విధంగానైనా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.

# పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షప్యాడులు అందజేత

**గార్ల, మార్చి18 ప్రభాతవార్త:**

మండల పరిధి మద్దివంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పరీక్షప్యాడులు, పెన్నులు, జామెట్రి పరికరాలు విద్యార్థులకు అందజేశారు. ఈనెల21 నుండి జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, మిగిలిఉన్న అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని కష్టమైన ఇష్టపడి చదివి ఎటువంటి ఆందోళనలు చెందకుండా పరీక్షలు మంచిగా రాసి అత్యుత్తమ మార్కులు సంపాదించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరుతేవాలని ఈసందర్భంగా పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**బచ్చన్నపేట, మార్చి18 ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో మంగళవారం ఆర్వీఎం హాస్పిటల్ డాక్టర్ల బృందం మండలంలోని కొడువటూర్ గ్రామంలో ఆర్థో పేషంట్లను షుగర్, బీపీ వంటి వ్యాధులపరీక్షలు చేసి వారికి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, పూర్వ రీజియన్ చైర్మన్ ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, పూర్వ జోనల్ చైర్మన్ జిల్లా రాజయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ముఠా అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

**పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు:**

1. ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామం, దామెర మండలం, వరంగల్ జిల్లా, 2. మైనర్ బాలిక, 3. వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మీల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకోని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి, గంజాయి త్రాగించిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడిరచడంతో అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి అధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను పట్టుకొని విచారించగా. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుర్కాలెన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకి తెలపడంతో, దీనికి సిద్ధపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమయి బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని మైనర్ నిందితురాలు ఇంస్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా బాలిక స్కూల్ వెళ్ళే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడంత పాటు మైనర్ నిందితురాలి ప్రియ్కుడెన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్‌తో కలిసి బాలికను తీసుకవెళ్ళి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్స్‌కు తీసుకవెళ్ళి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందిత్కులెన షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్‌లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒక్కడెన షేక్‌సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను



తీసుకవెళ్ళి గంజాయి త్రాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి త్రాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్‌ఫోన్లో చిత్రికరించామని (వాస్తవంగా వీడియా తీయలేదు). ఈ వీడియోను బయట పెడటామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయారని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం, ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్‌లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## లయన్స్ క్లబ్ అడిషనల్ సెక్రటరీ రమేష్ బాబు

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 18 :*

విద్యార్థులు పట్టుదలతో చదివి... చదువు చెప్పిన ఉపాధ్యాయులకు చదివించిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని లయన్స్ క్లబ్



అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ మామిడాల రమేష్ బాబు అన్నారు. మంగళ వారం లేబర్ కాలనీ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉషోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక గోల్ పెట్టుకుని ముందుకు సాగితే తప్పక అనుకున్న లక్ష్యంకు చేరుకుంటారని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ అల్ ది బెస్ట్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉషోదయ యూత్ సభ్యులు బొమ్మగల్ల వంశీ, కుందారపు రామకృష్ణ, పందిరి గోపి తదితరులు పాల్గొన్నారు

# పోషాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది...

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

*గోవిందరావుపేట ప్రభాతవా*

మంగళవారం పసర గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు అంబాల పోషాలు గుండెపోటుతో సోమవారం సాయంత్రం సమయంలో అకాల మరణం చెందగా వారి భౌతిక కాయానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, బద్దం లింగారెడ్డి, దేపాక కృష్ణ, పంగ శ్రీను, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, మిరియాల యాదగిరి రెడ్డి, గొంది కిరణ్, భూక్యా సుమలత, పాయం నారాయణ, తిక్క దుర్గారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పశువుల ఆసుపత్రిపై నిర్లక్ష మెందుకో,,,,?

**కాటాపురం ఏరియలో వైద్యమో నారాయనె ఇరువై ఏండ్లుగా వైద్యులు,,**

**సిబ్బందిని నియమించలే శిథాలావస్తలో పశువుల ఆసు పత్రిభవనం,పట్టించుకోని**

**పాలకులు, పై అధి కారులు వ్యాధులబారిన పడుతున్న వందలాదిపశువులు.**

*తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి 18)*

పశువుల ఆసుపత్రి పైపట్టింపేది ?పశువులకు వ్యాదులొస్తె వైద్యమేది ? అని రైతులు పై అదికారులను ప్రశ్నిస్తున్నారు. మండలం లోనికాటాపురం ఏరియాలో పశువులకు వైద్యమో నారాయనె అనెచందంగా ఉందంటున్నారు.కాటాపురంలో ఉన్నటువంటి పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరికూలిపోతున్నది. దీని విషయమై కోత్తభవనం నిర్మించాలని రైతులు గ్రామసభలో అదికారులను ప్రశ్నించారు. తీర్మాణం చేశారు. మంలసభలో సభదృషంటికి కో అప్పన్ నంబర్ దిలావర్ ఖాన్, ఎంపిటీసి మేడిశెట్టి జయమ్మ, పలుగ్రామాల సర్పంచులు, తెచ్చారు. ప్రదానమైన సమస్య అని కలెక్టర్ దృష్టికి తీర్మాణం చేసిపంపారు. అయినాపలితం లేకుండా పోయిందన్నారు. పలువురు రైతులు మేడిశెట్టి ఆనందం, తడకసాయి, తోటనర్సయ్యా, పల్నాటి రాంమ్మూర్తి, పూజరి మల్లయ్యా, వెంకట్రామయ్యా, పంబాపురం, నర్సాపురం, గంగారం గ్రామాల రైతులు మాట్లాడుతు వైద్యులు లేకగోపాల మిత్రలు, తాడ్వాయి సాయవైద్యులు తాత్కాలిక వైద్యం చేస్తు పశువను వ్యాదుల బారినుంచి కాపాడుతున్నారని తెలిపారు. పాడిగేథెలు ఊనె సమయంలో సరైన వైద్యం లేక ఇబ్బందికరంగా మారింది. పుట్టినగేదె దూడలు అనారోగ్యంతో పుట్టడం జరుగుతుంది. అంటున్నారు గర్భందాల్చని గేదేలకు గర్భంవచ్చే విదంగా వైద్యం చేసెవైద్యులు లేరనివాపోతున్నారు. సరైనమందులు పైనుంచి రాకపోవడం జరుగుతుంది. వ్యాదులు ప్రబలితె ప్రవేటు మందులను కొనుక్కోవలసి వస్తుంది. అనిరైతులు వాపోతున్నారు. ప్రస్తుత వేసవికాలం లో ఎండకు వేడెక్కిన గుంతలో నీటిని పశువులు తాగడం మూలంగా జబ్బవాపు( దొమ్మలు) వ్యాపిస్తున్నాయి. వెంటనె ఆసమయంలో వైద్యం చేయకపోతె వెంటనె పశువు చనిపోతుందిని రైతులు అంటున్నారు. పై అధికారులు గాని ప్రభుత్వం గాని కొత్తభవనం నిర్మించుటకు చర్యలు చేపట్టాలి. వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.

# డిప్యూటీ ఆర్ ఎం మాధవరావు, డి ఎం మోహన్ రావు లకు ఘనంగా వీడ్కోలు సభ

*మార్చ్ 18 ప్రభాతవార్త బాలసముద్రం :*

ఇటీవల టి జి ఎస్ ఆర్ టి సి విసి అండ్ ఎండి వి. సజ్జనార్ ఆదేశాలపై వరంగల్ రీజియన్ నుండి ఉప్పల్ వర్క్ షాపు సి ఓ ఎస్ గా బదిలీ అయిన ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ జి మాధవరావు, మియాపూర్ టు డిపో కి డిపో మేనేజర్ గా బదిలీ అయిన వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు లకు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది. ఈ సభకు ముఖ్య



అతిథిగా రీజినల్ మేనేజర్ భాను అధ్యక్షత వహించారు. వీడ్కోలు సభ సందర్భంగా తొమ్మిది డిపోల డిపో మేనేజర్లు ఎం.ఎఫ్ లు మాధవరావు సేవలను మోహన్ రావు సేవలను కొనియాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రీజినల్ మేనేజర్ డి విజయ భాను మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) గా కొనసాగుతున్న జి. మాధవ్ సేవలు మర్చిపోలేనివని అన్నారు. బదిలీపై ఉప్పల్ వర్క్ షాప్ కి కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ సి ఓ ఎస్ గా వెళుతున్న మాధవరావు మంచి సౌమ్యుడుగా మృదుస్వభావిగా అందరి మనలను పొందారని అన్నారు. వారు గత మూడు సంవత్సరాల నుండి అంకితభావంతో, కమిట్మెంట్తో తన విధులు నిర్వహించాలని అటువంటి వ్యక్తి సేవలను ఈ రీజియన్ లోని అధికారులు, ఉద్యోగులు ఎప్పుడు మర్చిపోరు అని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగతావారు కూడా విధులు నిర్వహించాలని అన్నారు. వారి హయాంలో బిఎస్ 6 వాహనాలు వచ్చాయని మంచి టెక్నాలజీ తెలిసిన మాధవరావు బిఎస్ సిక్స్ బస్సుల ద్వారా అత్యధిక ఇంధన పొదుపును తీసుకువచ్చే విధంగా శ్రమించారని రీజియన్ కి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారని అన్నారు. అలాగే వరంగల్ వన్ డిపో మేనేజర్ గా పనిచేసి మియాపూర్ టు డిపో కి డిపో మేనేజర్ గా బదిలీపై వెళ్తున్న మోహన్ రావు కూడా మంచి సేవలు అందించారని అన్నారు. చారిత్రకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో మాధవరావు సేవలు, మోహన్ రావు సేవలు మర్చిపోలేనివి అని అన్నారు. మోహన్ రావు తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద డిపోలేన వరంగల్ వన్ డిపోలో పనిచేసి మరింత పెద్ద డిపో అయినా మియాపూర్ టు డిపో కి బదిలీపై వెళ్లడం వారికి మరింత బాధ్యతలు పెరిగాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొంది ఆర్టీసీకి, ఆర్టీసీ కార్మికులకు, ప్రజలకు మంచి సేవ చేసి ఆర్టీసీకి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్ తో పాటు తొమ్మిది డిపోల డిపో మేనేజర్లైన ధరమ్ సింగ్ హనుమకొండ, మోహన్ రావు వరంగల్ 1, జ్యోత్స్న వరంగల్ 2, రవిచంద్ర పరకాల, ఇందు భూపాలపల్లి, ప్రసూనలక్ష్మి నర్సంపేట, శివ కుమార్ మహబూబాబాద్, వి పద్మావతి తొర్రూర్, స్వాతి జనగామ డిపో లతోపాటు ఏవో రవీందర్, ఇన్చార్జి పిఓ వీరన్న, తొమ్మిది డిపోల ఎం.ఎఫ్ లు, సూపర్వైజర్లు, డిఐలు, సేఫ్టీ వార్డెన్లు, అద్దె బస్సుల యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్కం ప్రభాకర్, ఆర్ ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొంగులేటిని కలిసిన మండల నాయకులు

*హసన్ పర్తి, మార్చి 18, ప్రభాతవార్త.*

ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి స్వాగతం పలుకుతున్న హసన్ పర్తి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి, సందరాజ్ సంతోష్, అయ్యల రాంరెడ్డి, మడిపల్లి మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర విజయ్,రామంచ ప్రభాకర్, శ్రీపతి మల్లేష్, గడం శ్రీధర్,సాయి చందు, తదితరులు ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

*పరకాల మార్చి 18( ప్రభాత వార్త)*

రోజువారి మాదిరిగా వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళిన ఓ రైతు ప్రమాదవశత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని కొండపర్తి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొండపర్తి గ్రామానికి చెందిన బాల్నే రమేష్ గౌడ్(45) వ్యవసాయంతో పాటు తాటితాళ్లు గీసుకుంటూ కుటుం బాన్ని పోషిస్తున్నాడు. రోజు మాది రిగా ఉదయం 6 గంటలకు వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళిన ఆ యన విద్యుత్ స్టార్టర్ సరిచేస్తుండగా షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.అక్కడ సమీ పంలో ఉన్న కొందరు రైతులు చూసి ఆయన వద్దకు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని వారు మృతుడి భార్యకు సమాచారం అందించారు. మృతుడి భార్య బాల్నే శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపా రు.మృతుడికి భార్య,కూతురు ఉ న్నారు.

## ప్రమాదానికి కారణమైన లారీ పట్టివేత డ్రైవర్‌పై కేసు నమోదు

*గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగి మృతికి కారణమైన లారీని పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని బొద్దుగొండ సమీపంలో జాతీయ రహదారిపై ఈనెల 17న సాయంత్రం వాహనం ఢీకొని ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న విద్యుత్ ఉద్యోగి, తొర్రూరు మండల పోలేపల్లి గ్రామానికి చెందిన తండ యాకస్వామి తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందిన విషయం తెలసిందే. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు ఉపక్రమించి బొద్దుగొండ శివారులోని పెట్రోల్‌బంక్ వద్ద అనుమానాస్పదంగా నిలిపిఉన్న లారీని గమనించారు. ఆ తర్వాత జరిపిన విచారణలో ప్రమాదానికి కారణం ఇదే లారీ అని గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మల్లంపల్లి నుండి కోదాడకు మట్టిలోడ్‌తో వెళుతున్న ఈ లారీ ఢీకొట్టడం వల్లనే ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న విద్యుత్ ఉద్యోగి మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారణకొచ్చారు. మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సిఐ సూర్యప్రకాష్ తెలిపారు. కాగా సదరు లారీ డ్రైవర్ ఫరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## అత్యాచారం కేసులో ముద్దాయికి 10 ఏండ్ల జైలు శిక్ష..

*మహాముత్తారం, మార్చి 18, ప్రభాతవా*

మహా ముత్తారం మండలం మహబూబ్ పల్లి కి చెందిన ఎరినేని నరేష్ అనే వ్యక్తి 2015 వ సంవత్సరంలో మండలానికి చెందిన ఒక వివాహిత స్త్రీని అత్యాచారం చేసినందుకు గాను అప్పుడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అడివి ముత్తారం పోలీస్ స్టేషన్ గా ఉన్న ఎస్సై వి. వెంకటేశ్వరరావు ఇట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయగా కాటారం సీఐ గా ఉన్న ఎడ్ల మహేష్ దర్యాప్తు పూర్తి చేయగా ఇట్టి కేసులో పిపి ఏ. శ్రీనివాస్ తన వాదనలు వినిపించగా ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్ కోర్ట్ న్యాయమూర్తి పి. నారాయణ బాబు మంగళవారం ఇట్టి కేసులో ముద్దాయికి 10 సంవత్సరముల ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా అట్టి వ్యక్తిని చర్లపల్లి జైలుకి తరలించడం అయినదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె సమర్థవంతంగా దర్యాప్తును నిర్వహించిన అధికారులను మరియు కోర్టులో సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి శిక్ష పడే విధంగా కృషిచేసిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని, కాటారం సిఐ నాగార్జున రావుని, మరియు కోర్టు సిబ్బందిని అభినందించడం జరిగిందని మహాముత్తారం (అడవిముత్తారం)ఎస్సై పి. మహేందర్ కుమార్ తెలిపారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడి మృతి.

*చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త :*

మండలంలో ని లక్షీ మ్మపూర్ తండా వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పోతన వేన అజయ్ కుమార్ (24) అనే యువకుడు సోమవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్షీ మ్మపురం గ్రామానికి చెందిన పోతన వేన అజయ్ కుమార్ పని నిమిత్తం చిట్యాల కు వచ్చి తిరిగి భూపాలపల్లి వెళుతున్న క్రమంలో లక్షీ మ్మపురం తండ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయినట్లు చెప్పారు. గమనించిన స్థానికులు 108 లో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అజయ్ కుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు చెప్పారు. తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.




# రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఎంతో మేలు

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం లకు కృతజ్ఞతలు**

**కాటారంలో బాణసంచా కాల్చి సంబరాలు**

*కాటారం, మార్చి 18, ప్రభాతవార్త*

రాజీవ్ యువవికాసం పథకం ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డికి, ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధరబాబుకి, ఎస్సి కార్పొరేషన్ చేర్మెన్ నాగరిగారి ప్రితం కి కృతజ్ఞతలు తెలుపుతూ కాటారం మండల ఏస్సి సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పథకంతో నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు కావున సంబంధిత నిరుద్యోగ యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఏస్సి సెల్ ఉపాధ్యక్షులు దుర్గం రాజబాబు, నీలాల సమ్మయ్య, ఇనుగాలా లింగయ్య, చిట్యాల చెంద్ర సాగర్, దామారా వేణు, రాజు, సుధాకర్, మల్లయ్య, టాని సుదర్శన్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస పథకంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*మహాదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ రాజీవ్ యువ వికాస పథకంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం అమలు చేస్తున్న తరుణంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులు చాలామంది ఉన్నారని, వారిని కూడా పరిగణలోనికి తీసుకొని వారికి ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. రేషన్ కార్డు లేక చాలామంది ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఓ మంచి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చాలామంది యువత పెళ్లిళ్లు చేసుకుని పిల్లలు ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, రాజీవ్ యువ వికాస పేరుతో నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువతను కూడా గుర్తించి రాజీవ్ యువ వికాస పథకం కింద అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**కాటారం తహసీల్దార్ నాగరాజు**

**ఎంజేపి పాఠశాలను తనిఖీచేసిన తహసిల్దార్**

*కాటారం, మార్చి 18, ప్రభాతవార్త*



విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కాటారం తాసిల్దార్ ఎ. నాగరాజు సూచించారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలను సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఫుడ్ కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్స్, స్కూల్ క్యాంపస్, తదితర పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తనిఖీల్లో కాటారం గిర్ధవర్ వెంకన్న, రెవెన్యూ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్

*కాటారం, మార్చి 18, ప్రభాతవార్త*



కాటారం మండలంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కాటారం తహసిల్దార్ ఎ. నాగరాజు మంగళవారం తనిఖీ చేశారు. కాటారం మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, గిరిజన బాలుర పాఠశాల, ఆదర్శ విద్యాలయం లలో వసతుల పట్ల ఆరా తీసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు ఫర్నిచర్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, లైటింగ్, సిసి కెమెరా లతోపాటు తదితర మోలిక సదుపాయాలు అందుబాటులో సౌకర్యవంతంగా కలిగి ఉండాలని సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల నిర్వహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ తీసుకున్న గారెపలి వాసి

**అభినందిస్తున్న స్థానికులు**

*కాటారం, మార్చి 18, ప్రభాతవార్త*



ముంబాయిలో జరిగిన కార్యక్రమంలో ఇండియా మొట్ట మొదటి ఐపీఎస్ అధికారి మరియు పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్.కిరణ్ బేడీ అండ్ ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఒలింపిక్ గోల్డ్ మేడలిస్ట్ సైన నెహ్వాల్ చేతుల మీదుగా "బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు "తీసుకున్న కాటారం మండలకేంద్రం గారెపల్లి వాస్తవ్యులు "సుంకరి శ్రీధర్ పటేల్" కి హృదయ పూర్వక శుభాకాంక్షలను స్థానిక యువత, ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నట్లు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. సుంకరి శ్రీధర్ గత కొన్ని సంవత్సరాలుగా పూణే లో ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ గా కొనసాగుతున్నట్లు తెలుపుతూ భవిష్యత్ లో మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షి ంచారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**ఉజ్వల భవిష్యత్తుతో ముందుకు సాగండి మాజీ ఎంపీపీ**

*మల్హార్ రావు, మార్చి 18, ప్రభాతవార్త*



మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పెద్దతుండ్ల పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో పట్టుదలతో ముందుకు సాగి కన్న తల్లిదండ్రులకు గురువులకు పేరు తేవాలని సూచించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు బి తిరుపతి మాట్లాడుతూ భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్ శర్మ, ఎండి యాకూబ్ పాషా, ఐత మహేందర్, మానస, సవిత, సరిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయుడు రవీందర్ మరియు ఓఎస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల అప్పగింత

*కాటారం, మార్చి 18, ప్రభాతవార్త*



కాటారం మండలంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని 5 ఫోన్ లను తిరిగి బాధితులకు అప్పగించినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మంగళవారం తెలిపారు. ఇబ్రహీంపల్లికి చెందిన తాళ్ల బాపు, రుద్రారం కు చెందిన దుర్గం రాజ్ కుమార్, కాటారంకు చెందిన పసుల స్వాతి, కొమ్ము సురేష్, ములుగుపల్లి కి చెందిన ఐత లక్ష్మణ్ లు తమ ఫోన్ లను పోగొట్టుకోగ తిరిగి వారికీ అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఎం. అభినవ్ తో పాటు ప్రొహిబిషనల్ ఎస్సై గీత, కానిస్టేబుల్ గణేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను తిరిగి అప్పగించేందుకు కృషిచేసిన ప్రొహిబిషనల్ ఎస్సై గీత, కానిస్టేబుల్ గణేష్ లను కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అభినందించారు.

## సపోర్టు టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ ప్యాడ్ పంపిణీ

**ఉజ్వల భవిష్యత్తుకు పదోతరగతి తొలి మెట్టు**

*మల్హార్ రావు, మార్చి 18, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,,మల్లారం హై స్కూల్, పెద్దతూండ్ల, వల్లెంకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 66 మంది విద్యార్థులకు మంగళవారం సపోర్ట్ టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలక తొలిమెట్టు అని, ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా విజయవంతంగా పరీక్ష పూర్తి చేయాలని కోరుకున్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు వీరమనేని సంపత్ రావు, పేరాల వెంకటేశ్వరరావు, కామ సమ్మయ్య, చెన్నూరు దేవదానం, ఒళ్ళల రమేష్, చిలకమారి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## 21న పిఏసీఎస్ సర్వసభ్య సమావేశం

*కాటారం, మార్చి 18, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి (కె)లో ఉదయం 10:30గంటలకు సొసైటీ అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సీఈవో ఎడ్ల సతీష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత డైరెక్టర్లు, రైతులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# పట్టణంలో దోమల బెడద

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో విపరీతమైన దోమల వల్ల పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి అయితే చాలు అసలే వేసవికాలం ఉక్కపోతతో బాధపడుతున్న ప్రజలకు దోమలు తోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలలో ఉన్న డ్రైనేజీలు అపరిశుభ్రత నిండిపోవడం వల్ల దోమలు చేరి రాత్రివేళ నిద్ర పోనివ్వకుండా అదే పనిగా కుడుతున్నాయని వాపోతున్నారు. దోమల నివారణకు ఎన్ని రకాల మస్కిటో ఆల్ అవుట్, ఎలక్ట్రికల్ బ్యాట్స్ వివిధ రసాయనాలతో కూడిన ఎన్ని చిట్కాలు వాడిన లాభం కుండా పోతుందని అంటున్నారు. విపరీతమైన దోమలతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకే అవకాశం ఉందని భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు,



సిబ్బంది వెంటనే స్పందించి పట్టణంలోని కాలనీలలో ఉన్న డ్రైనేజీలు శుభ్రం చేసి రాత్రివేళ ఫాగ్ మిషన్ తో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అంతేకాకుండా ఇళ్ల మధ్యలో ఉన్న ఓపెన్ ప్లాట్లు కూడా పిచ్చి మొక్కలు, చెత్త చెదారంతో నిండిపోయి ఉన్నాయని వాటి వల్ల పారిశుద్ధం లోపించి వీధి కుక్కలు, పందులు చేరి దొర్లడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని అంటున్నారు. ఓపెన్ ప్లాట్ లలో ఉన్న చెత్తను కూడా తొలగించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా డ్రైనేజీలు, ఓపెన్ ప్లాట్లలో బ్లీచింగ్ ఫౌడర్, దోమల మందు పిచికారి చేయాలని కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

*పరకాల మార్చి 18( ప్రభాత వార్త)*

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరలో అమలులోకి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం పరకాల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే మరింత నష్టం జరుగుతుందని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని దీనిని గుర్తించి సుప్రీం కోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం బాధాకరమని నరేష్ మాదిగ పేర్కొన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షకు జర్నలిస్టుల సంఘం నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు దాసరి రమేష్ ఎండి పాష .మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకుడు కోడెపాక భాస్కర్, మాదిగ విద్యా సమైక్యబొచ్చు నవదీప్, ఏకు కృష్ణ, ఒంటేరు పరమేష్, బొచ్చు రాకేష్, బోట్లజాను పాల్గొన్నారు.



# ఓయూలో ఆంక్షలు ఎత్తివేయాలి:

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

*ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం) మార్చి 18*

ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళనలను నిషేధిస్తూ విడుదల చేసిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ,విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని, కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని, తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే రద్దు



చేయాలని డిమాండ్ చేశారు. అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీచేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని, ఓయులో ఆందోళనలో వద్దనే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

*శాయంపేట, మార్చి 18, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపులేరని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. మంగళవారం శాయంపేట పోలీసులు ఉద్యమకారుడైన శివను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక ఏడాది కాలంలో 6 సార్లు అక్రమ అరెస్టులు వెల్లడించారు. బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం అసెంబ్లీ ముట్టడిలో భాగంగా సామాజిక ప్రజా ఉద్యమాలకు వేదికైన ఓయూలో విద్యార్థులు నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం అన్యాయమన్నారు. విద్యాశాఖకు మంత్రిని నియమించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నాడని మండిపడ్డారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అవుతున్నారని ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని దమ్మూంటే రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.



### శ్రీ మహాత్మ హైస్కూల్లో ఎస్ఎస్సి వీడుకోలు సమావేశ వేడుకలు

**పాల్గొన్న ప్రముఖులు గిద్దె రామ్ నర్సయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ రాయపర్తి**

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 18*

రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాత్మ హైస్కూల్లో ఎస్ఎస్సి విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని నింపి పరీక్షలు బాగా రాయాలని ప్రముఖ కళాకారుడు గిద్దె రాంనర్సయ్య, తెలియజేశారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ, పిల్లలు ఆటలలో పాటలలో మానసికంగా దృఢంగా ఉండాలని తెలియజేశారు పిల్లలు ఎక్కువగా సెల్ఫోన్లకు అడిక్ట్ కావద్దని తెలియజేశారు.మీరు మీ తల్లిదండ్రుల పేరు తెచ్చే విధంగా ఉన్నత చదువులు చదివి మంచి జాబ్స్ కొట్టాలని అదేవిధంగా సమాజం పట్ల సేవా దృక్పథంతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరికొండ శ్రీనివాస్, శ్రీ మహాత్మ హైస్కూల్ చైర్మన్ కుంట రమేష్ యాదవ్,పాఠశాల కరస్పాండెంట్, కుంట సరిత, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని పాల్గొన్నారు.






# రాయపర్తి మండలంలో పలు కుటుంబాల పరామర్శ

## పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి.

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 18*

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు రాయపర్తి మండలంలో పలు గ్రామాలను సందర్శించి, అనారోగ్యం, మరణాలు మరియు కుటుంబ కలహాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు..బాలునాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మయ్య నాయక్ గారి సతీమణి ఇటీవల ఆపరేషన్



చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు..మైలారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గాడిపెల్లి సారయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు..అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల వెంకన్న గారు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు..పెరికెడు గ్రామంలో రాజ్ మహ్మద్ గారి తల్లి మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, మద్దతుగా నిలిచారు..రాయపర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో బొమ్మల సతీష్ మరణించగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు..పత్రికా మిత్రుడు లక్ష్మణ్, మల్లేష్ అన్న గారు ఐత వెంకన్న గారు మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఎలాంటి సహాయం అవసరమైనా అందిస్తామని హామీ ఇచ్చారు..కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మన నారాయణ గారి సతీమణి మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..కొలనపల్లి గ్రామంలో సీనియర్ మహిళా కార్యకర్త వంగాల మారమ్మ గారు అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలి సేవలను ప్రశంసించారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం కొరకై దరఖాస్తు చేసుకోండి.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు.

*శాయంపేట, మార్చి 18, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలంలోని నిరుద్యోగ యువత యువ రాజీవ్ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు అన్నారు.ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ. 6 కోట్లతో రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం హర్షనీయమని వెల్లడించారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ. 3 లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ పథకం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని నాగరాజు కోరారు.



# అభ్యసన ఫలితాలు సాధించేలా బోధన చేయాలి

**ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎస్ఎం అహమ్మద్**

ములుగు, మార్చి 18, ప్రభాతవార్త :ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గారి ఆదేశానుసారం ఎస్ సి ఈ ఆర్ టి ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎస్.ఎం.అహ్మద్ గారు ఈరోజు  ములుగు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లంపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మల్లంపల్లి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ములుగు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ములుగు, తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి మరియు వెంకటాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్, కస్తూర్బా గాంధీ విద్యాలయం జవహర్ నగర్ పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులందరు అభ్యసన ఫలితాలు ( లర్నింగ్ అవుట్ కమ్స్ ) సాధించేలా ప్రణాళిక బద్ధమైన బోధన చేయాలని, బోధన అభ్యసన ప్రక్రియలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ఉపయోగించాలని, పాఠశాల లైబ్రరీ మరియు ఇటీవల ప్రారంభించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యా యులను కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధన అభ్యసన ప్రక్రియను అమలు చేయడంలో తనదైన ప్రత్యేక శైలి కలిగి ఉండాలని కోరారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులందరూ  ఒక రోల్ మోడల్ గా ఉండేలా పనిచేయాలని కోరారు.అదేవిధంగా పదో తరగతి విద్యార్థులతో



మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ప్రతి పాఠ్యాంశం పట్ల అవగాహన ఉండాలని ప్రశ్నాపత్రంలో ఏ అకాడమిక్ స్టాండర్డ్స్ ఉపయోగించి ప్రశ్నలు తయారు చేస్తారో వాటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు అదేవిధంగా విద్యార్థులు రాయబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. మార్చి 31 లోగా ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి ఎండ్ లైన్ టెస్ట్ నిర్వహించి ఫలితాలు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి,  జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ గ్యాదరి రమాదేవి,  ఎస్ ఆర్ పి షేక్ హాజీ నూరాని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ హైస్కూల్లో పరిశీలించిన ఎస్సీఈఆర్టీసి టీం

*వెంకటాపూర్, మార్చి 18, ప్రభాతవార్త :*



ఎస్.ఇ.ఆర్.టి స్టేట్ టీమ్ అబ్జర్వర్ మాథయినా హిమ్మద్ గారు మరియు వారితో పాటు ములుగు జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మల్లారెడ్డి గారు జిల్లా పరిషత్ వెంకటాపూర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల మీద భయాన్ని తొలగిస్తూ చక్కటి అవగాహన ను మరియు ప్రేరణను కల్గించారు.అలాగే విద్యార్థులను సబ్జెక్ట్స్ కి సంబంధించిన కనీస అభ్యసన సామర్థ్యాలను పలు ప్రశ్నల ద్వారా పరీక్షించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.ఆహ్లాద కరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని,సందేహాలను సంబంధిత సబ్జెక్టు టీచర్స్ ద్వారా డైరెక్ట్ గా గానీ ,వాట్సప్ ద్వారా గానీ,ఫోన్ ద్వారా గానీ నివృత్తి చేసుకోవాలన్నారు.విషయాలను బట్టి పట్టకుండా బేసిక్ కాన్సెప్ట్స్ ని గుర్తు పెట్టుకుంటే మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు మరియు మీ స్కూలుకి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా స్కూల్ రికార్డ్స్ చెక్ చేసి ఉపాధ్యాయులకు తగిన సలహాలు మరియు సూచనలు చేశారు.ఉపాధ్యాయులు ముఖ్యంగా సమయ పాలన పాటించాలని, స్కూలు రికార్డ్స్ అప్డేట్ గా ఉంచుకోవాలని,బోధనలో లిప్ ని అమలు చేస్తూ,టీ.ఎల్.ఎం ,లెర్నింగ్ ఔట్ కమ్స్ మరియు చైల్డ్ రైట్స్ ప్రతి తరగతిలో ప్రదర్శించాలని,స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కి , కల్చరల్ ఆక్టివిటీస్ కి ప్రాధాన్యత ఇవ్వాలని ,విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు ను అందించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీటిని సక్రమంగా అమలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరవ నీయులు శ్రీమతి టీ రాధిక గారు మరియు టీచర్స్ బాబూరావు ,ఫిరోజ్, కిరణ్ కుమార్,సంధ్యారాణి, జగన్ మోహన్,మహేష్, అంబేద్కర్,కిషోర్ బాబు, జ్యోస్న,సి ఆర్పీ కుమార్ పాడియా గారు మరియు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ అండ్ టీచర్స్ పాల్గొన్నారు.

# పోషాలు మరణం ప్రజా ఉద్యమానికి తీరనిలోటు

**నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పోరాడిన నాయకుడు అంబాల పోషాలు.**

**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు వ్యవసాయ కార్మిక సంఘం నేత అంబాల పోశాలు మరణం సిపిఎం పార్టీకి బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు తీరని లోటు అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య అన్నారు. అంబాల పోశాలు సోమవారం గుండెపోటుతో  వరంగల్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. మంగళవారం అంబాల పోషాలు హఠాత్ మరణం పట్ల సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పసర లోని వారి స్వగృహంలో పోశాలు పార్థివ దేహం పై ఎర్రగుడ్డ కప్పి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంతాప సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా.నాగయ్య పాల్గొని మాట్లాడుతూ అంబాల పోశాలు నమ్మిన సిద్ధాంతం కోసం అంకితభావంతో, పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు.పోశాలు 1969 నుండి నేటి వరకు సిపిఎం పార్టీలో క్రియాశీల కార్యకర్తగా నాయకుడిగా పని చేశారని తెలిపారు. పెద ప్రజలకు భూమి ,ఇంటి స్థలాలు ,కూలీరెట్లు పెంచాలని అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. అనేక సందర్భాల్లో నిర్బంధాన్ని ఎదుర్కొని జైలు జీవితం అనుభవించాడని పేర్కొన్నారు.  తాను నమ్మిన సిద్ధాంతం కోసం కష్టజీవుల హక్కుల కోసం, చివరి శ్వాస వరకు ఎర్ర జెండా కోసం పరితపించాడని అన్నారు. పార్టీలో కార్యకర్తల్లో ఉన్న అంతర్గత విభేదాలను పరిష్కరించడంలో ఆయన పాత్ర కీలకమని తెలిపారు. తనతో పాటు తన కుటుంబాన్ని కమ్యూనిస్టు అడుగుజాడల్లో నడిపించారని, పార్టీలో ఎంతో నిబద్ధతతో అంకితభావంతో పనిచేశాడని అన్నారు .అలాంటి మహా నాయకుని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి కార్మిక వర్గ పేదలకు బడుగు బలహీన వర్గాలకు తీరని నష్టమని అన్నారు .ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు కొనసాగాలని, ఆయన చూపిన సమసమాజ లక్ష్యం కోసం సోషలిస్టు సమాజం కోసం పాటుపడడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ , మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటరెడ్డి ,చిట్టిబాబు, దావుద్, జిల్లా కమిటీ సభ్యులు ఆగిరెడ్డి గఫూర్ రాజేష్ రాజేందర్ ప్రవీణ్ మండల కమిటీ సభ్యులు సూర్య నారాయణ కృష్ణారావు ఆదిరెడ్డి రామస్వామి సదానందం కవిత రాజేశ్వరి ఉపేంద్ర చారి,గౌస్ ,ఐలయ్య, శాఖా కార్య దర్శులు జిట్టబోయిన రమేష్,పల్లపు రాజు, బ్రహ్మాచారి ,సువర్ణ, శ్రీనివాస్ లెనిన్ నాగేష్ అయి లయ్య సారయ్య,,నరసయ్య,సంజీవ, మహేందర్ ,ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

# లక్ష్మీదేవిపేట హైస్కూల్లో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**దాతృత్వం చాటుకున్న ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు వీరేష్ నాయక్**



**వెంకటాపూర్, మార్చి 18, ప్రభాతవార్త :** లక్ష్మీదేవి పేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని వెంకటాపూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడు విరేష్ నాయక్ అంద్నిచి తన దాతృత్వం చాటుకున్నాడు. అలాగే స్కూలు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ్ల రాజయ్య. పిఏసిఎస్ డైరెక్టర్ నక్క సదయ్య పాలంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై కమిషనర్ తో మిల్లర్ల సమస్యలు చర్చించిన బాదం

*ములుగు, మార్చి 18, ప్రభాతవార్త :*




హైదరాబాద్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్ ను రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైస్ మిల్లర్లు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలపై కమిషనర్ తో చర్చించడం జరిగింది. మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆయన కమిషనర్ను కోరగా, కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని బాదం ప్రవీణ్ తెలిపారు.

# ముమ్మరంగా డ్రైనేజి విస్తరణ పనులు

**.తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి18)** మండలకేంద్రంలోని తాడ్వాయిలో డ్రైనేజి విస్తరణ పనులు ఎట్టకేలకు కదిలాయి. ముమ్మరంగా చేస్తున్నారు. పనులను ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ రోలర్ తొ మట్టిపనులు చదునుచేస్తున్నారు. డ్రైనేజిపై బిల్లలు వేసెపనులు పూర్తయిన కాడికి టైయిల్స్ ఏర్పాటు చేసెందుకు రోలర్ తొ మట్టిని తొక్కిస్తున్నారు. రెండురోజులుగా ఈపనులు సాగుతున్నాయి. వర్షాకాలం రాబోతున్నది వర్షపునీల్లన్నీ డ్రైనేజిపైనె పడుతాయి. రోడ్డుకు ఉన్నటువంటి ఇండ్లలో కిచేరుతాయి. స్తానికులు లబో,దిబో మని అనేవిధంగా డ్రైనేజి ఉంటుంది. ఆసమయంలో వర్సాలునిండుగా వీలు లెని విధంగా ఉంటాయి. అందుచేత ముందుజాగ్రత్తగా ఇప్పుడే మేల్కొని పనులు పూర్తిచేస్తె ఏసమస్య లేకుండా ఉంటుంది .అనిదూరదృష్టితొ కాంట్రాక్టర్ డ్రైనేజి పనులు ముందుగా పూర్తిచేసెందుకు కదిలాడు. ఆశ్రమ పాఠశాల వైపున నెమ్మది నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మంచినీల్ల బావినుంచి మొదలుకుని సిండికేట్ బ్యాంకు దాకపనులు వచ్చాయి. రోడ్డుకు అవతలవైపున మాత్రం మసీదు నుంచి ఇప్పుడే కదులుతున్నాయి. ఏది ఏమైన పనుల్లొ కొంచెం అలజడి మొదలైందని ప్రయణికులు అంటున్నారు. ఈపనులు పూర్తయితె టైయిల్స్ ఏర్పాటు పనులు జూన్ రాకముందే వేయలని అంటున్నారు.

# వ్యక్తిగత దూషణలు కాదు అభివృద్ధిపై వివరణ ఇవ్వండి

**ఏటూరునాగారం రూరల్,మార్చి 18, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై మొసలి కన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆమె కూడా మంత్రి అయ్యారు. గతంలో వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు. వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని, ఈ నెల 15 తారీకున పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో



జరుగుతున్న అవకతవకలపై మా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ ్మ నరసింహ రావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది. దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని వారు ఖండించినారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది. ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అనే దానిమీద వారు చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంత డెవలప్మెంట్ అయింది, ఎన్నో రోడ్లు వచ్చినాయి. ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం, మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు, ప్రతి గ్రామంలో రోడ్లు, నీటి సౌకర్యం, 24 గంటల కరెంటు, రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్ల నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని, మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజి నుండి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటేప్రజా అగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, పిఏసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్, మాదరి రామయ్య, దన్నపునేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## జూ పార్కు కు కొండ గొర్రె

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



బుస్సాపూర్ అటవి నుంచి జనవాసంలోకి వచ్చిన కొండ గొర్రెను మంగళవారం ఎఫ్. ఆర్. వో. జే.మాధవి శీతల్ అటవీ శాఖ అధికారి వరంగల్ జూ పార్కు తరలించామని ఆమె తెలిపారు. అటవీశాఖ అధికారి మాధవి శీతల్ తెలిపిన వివరాల ప్రకారం.. బుస్సాపూర్ బీట్ అటవీ ప్రాంతంలో , మంగళవారం ఉదయం అటవీ అధికారులకు కొండ గొర్రె ఒంటరిగా బుస్సాపూర్ ఊరు పక్కన కనబడంతో, ఎఫ్, బి,ఓ. టి దీప్లాల్, సెక్షన్ ఆఫీసర్లతో కలిసి, స్వాధీనం చేసుకొని పసర అటవీ శాఖ కార్యాలయానికి తరలించామని ఆమె అన్నారు. అక్కడినుంచి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరంగల్ జూ పార్కు తరలించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ ఎం వేణుగోపాల్, ఎఫ్ బి ఓ టి దీప్లాల్, ఎఫ్, బి, ఓ, బి అర్జున్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి..సిడిపిఓ

ఈపి ప్రేమలత.

**ఏటూరునాగారం రూరల్,మార్చి 18, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయి మహిళామండలి ఆధ్వర్యంలో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా బి రేణుక అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ।దిదిళీ ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఈపి ప్రేమలత మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజం లో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్



వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవు పలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన నెహ్రు యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూశారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రిసోర్స్ పర్సన్ గా కె జ్యోతి హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా ఆకులపెల్లి మధు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. వివిధ సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం డా సిహెచ్ వెంకటయ్య, ఐటీడీఏ నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్ హరికృష్ణ, ఓఆర్డబ్ల్యు (ఎం) బి రాజు, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు. అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

## ఆశ్రమ పాఠశాలలో వీడ్కోలు అభినందన సభ

**ప్రభాత వార్త ఏటూర్ నాగారం:**



మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు అభినందన సభను మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులు పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలకడం జరిగింది ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో వారి యొక్క జ్ఞాపకాలను హూనెమరు వేసుకున్నారువారి చిన్న నాటి మధుర స్మృతులను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ మడే నాగేశ్వరరావు గారు సభాధ్యక్షులుగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్ రమేష్ సత్యనారాయణ పాపారావు బుచ్చయ్య హిందీ పండిట్ ,కిరణ్ భానుతు శ్రీనివాస్ నర్సింగరావు నాగరాజు వెంకన్న అశ్విని మరియు పాఠశాల సి ఆర్ టిఉపాధ్యాయులు నాగరాజు కిషన్ గిరిబాబు లక్ష్మీనారాయణ డిప్యూటీ వార్డెన్ జరుపు ల రాజారాం మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు ఈ సమావేశంలోనే పదవ తరగతి హాల్ టికెట్ తో పాటు ఎగ్జామ్ ప్యాడ్, కంపాస్, రెండు బ్లూ పెన్నులు, రెండు బ్లాక్ పెన్నులు, మెటల్ స్కేల్, పెన్సిల్, షార్పనర్ మరియు ఎరేజర్ లను మరియు వాటర్ బాటిల్లను ప్రతి విద్యార్థికి అందజేస్తూ పరీక్ష సమయం లో పాటించవలసిన జాగ్రత్తలను, కొన్ని మెళకువలను, సూచనలు చేయడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి

**మంగపేట మార్చి18, ప్రభాత వార్త** అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలిరేషన్ కార్డు ప్రామాణికాన్ని తొలగించాలని ఆదివాసీ ప్రజా సంఘాలు జే ఏ సి మంగపేట మండలం అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మంగపేట : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నియోజకవర్గంలో అధికారులు పారదర్శకంగా అమలు చేయాలని ఆదినారాయ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలన్నారు. నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలని, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ది దారులను ఎంపిక చేపట్టలన్నారు. మరో వైపు ఈ పథకానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలంటే వృత్తి నైపుణ్యం, స్టడీ సరీ ్టఫికెట్లుతో పాటు రేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని, నేటి ప్రజా ప్రభుత్వ పాలన పదిహేను నెలలు గడుస్తున్నా కనీసం



గ్రామాలలో ఒక్క కుటుంబాని కి ఆహా ర భద్రకార్డులు జారీ కాలేదన్నారు. పాలకుల మాటలు హామీలకే పరిమితం అయ్యాయని ఆరోపిం చారు. దీనితో పథకానికి ధరఖాస్తు చేసుకొనే యువత రేషన్ కార్డు లు లేక పోవడంతో పెద్ద ఎత్తున నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు స్వీకరణలో రేషన్ కార్డు ప్రామాణిక కాలాన్ని తొలగించి, మారేదైన గుర్తింపు ను జోడించాలాని ఆయన ప్రభుత్వం కు విజ్ఞప్తిచేశారు.

# వైభవంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

భయం వీడి పట్టుదలతో చదవాలి.

విద్యార్థులు లక్ష ్య సాధనకై శ్రమించాలి

పదవ తరగతి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు

పసర సిఐ గద్ద రవీందర్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** జడ్పిహెచ్ఎస్ చల్వాయి పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులచే వీడ్కోలు సభ అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిథులుగా పసర సీ.ఐ. రవీందర్, భూపాల్ పల్లి ఎస్,ఐ.దాసరి సుధాకర్, మట్టెవాడ సి,ఐ.గోపి హాజరై వారి చేతుల మీదుగా పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు చాపల ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం జామెంట్రీ బాక్స్, ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్లు పాఠశాలకు అందజేశారు. వీటిని పసర సీఐ రవీందర్ మరియు భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్ విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిపసర సీఐ రవీందర్ మాట్లాడుతూ, భయం వీడి పట్టుదలతో చదవాలని, విద్యార్థిని విద్యార్థులు లక్ష ్య సాధనకై శ్రమించాలని, పదవ తరగతి ఫలితాలతోనే ఉన్నత చదువుల కోసం అవకాశాలు కలిసి వస్తాయని వారు అన్నారు. పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ దుర్వ్యాసనలకు



అలవాటు కావద్దని,విరివిగా మొబైల్ లను వాడవద్దని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే క్రమశిక్షణతో కూడిన చదువు చాలా ముఖ్యమని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, ఉపాధ్యా యులు శ్యాంసుందర్ రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రావు, రమణమూర్తి, సుధాకర్, సారయ్య, బాబు, అన్నపూర్ణ, శ్రీదేవి, స్వాతి, స్రవంతి, శరణ్య, పీడిఅవంతిక, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి**

**ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకము**

**ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం*



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న భోజనశాల, వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలనితెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో కీలకమని, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు ప్రతిరోజు నాలుగైదు గంటలు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా విద్యను అభ్యసించాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నూతన విద్యా బోధన విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. చదువులో రాణిస్తామో రాణించమనే భయాన్ని తొలగించుకొని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యలో రాణించి నిజం చేయాలని సూచించారు అనంతరంమండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అగ్నిపత్ 2025 26 సంవత్సరంలో భారత సైన్యంలో చేయడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగాకలెక్టర్ హాజరై మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభ కనపరిస్తే మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు పొందే అవకాశాలు వస్తాయని, యువత ఏదో ఒక రంగంలో విద్యను అభ్యసించడానికి చొరవ చూపాలని సూచించారు. భారత సైన్యంలో చేరడానికి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కష్టపడితేనే అన్ని ఫలాలను పొందుతారని అన్నారు. భారత సైన్యంలో చేరడానికి అవివాహిత యువతకు ముందుకు రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మోవీన్ కుమార్, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, కార్యదర్శి, గ్రామ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్‌బ్రిడ్జి, మున్నేరు ప్రాజెక్టు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయండి

*గార్ల, మార్చి18 ప్రభాతవార్త:*

మండల పరిధి రాంపురం గ్రామసమీపంలో ప్రవహిస్తున్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి, ముల్కనూరు గ్రామం సమీపంలో మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి మార్చి బడ్జెట్‌లో నిధులు మంజూరుచేసి వెంటనే నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో మంగళవారం వంగూరి పెద్దవెంకటేశ్వర్లు అద్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీమండల కమిటి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎండకాలం ప్రారంభంలోనే పాఖాలయేటి చెక్‌డ్యాం నీరులేక ఎండిపోయిందని, తాగునీరుకు కరువు ఏర్పడిందని, యాసంగి పంటలు వేసుకొని నీరందక రైతుల ఆందోళన పడుతున్నారన్నారు. తక్షణమే శ్రీరాంసాగర్ కాలువ నీటిని పాఖాలయేటికి విడుదలచేసి తాగునీటి సమస్య, పశువుల తాగునీటి సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని 30పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు నియమించి మండలప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలను పోరాటాల వైపు మళ్ళించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలలో చైతన్యం తెచ్చేలా పార్టిశ్రేణులు కృషి చేయాలని కోరారు. పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో మండలంలో ప్రధాన సమస్య, రాంపురం, మద్దివంచ పంచాయితీ గ్రామాల ప్రజలకు సరియైన రహదారి మార్గం లేక యేండ్ల తరబడి ఇబ్బంది తీరుతాయని, మున్నేరు ప్రాజెక్టు నిర్మాణంతో తాగు,సాగునీరు అంది రైతన్నల అభ్యున్నతికి కృషి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మండల ప్రజలపై శ్రద్దచూపి మార్చిలో బడ్జెట్ నిధులు కెటాయించేందుకు ముఖ్యమంత్రితో సంప్రదింపులకు కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, మల్లెల నాగమణి, చింతమౌనిక, బాగం లోకేశ్వరావు, చింత ఎల్లయ్య, ధరావత్ కైబాబు, అలవాల రామకృష్ణ, ఇస్లావత్‌రాము, తదితరులున్నారు.



## పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి18,ప్రభాతవార్త:*



మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలలో పదొవ తరగతి విద్యార్థలకు మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. తమ భవిష్యత్తు తమ నడవడికపై ఆధారపడి ఉందన్నారు. మంచి లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా సరైన ప్రణాళికతో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని అభిలాషించారు. పదొవ తరగతి విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు. పదొవ తరగతి పరీక్షల్లో 500మార్కులు దాటిన విద్యార్థులకు రూ.5వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రామాదేవి, పరమాత్మచారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటిని వృధా చేయవద్దు

**- పంచాయతీ కార్యదర్శి కె.శ్రీధర్**

*నర్మెట, మార్చి18 ప్రభాతవార్త :*



వేసవికాలం సమీపిస్తున్నందున నర్మెట గ్రామ ప్రజలు ఎవరు నీటిని వృధా చేయవద్దని, నీటిని పొదుపుగా వాడుకోవాలని పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ మంగళవారం తెలిపారు. ప్రజలు నల్లనీరు ట్యాంకులు నిండగానే బంద్ చేసుకోవాలని అన్నారు. ట్యాంకులు నిండి ఎవరి నీరూఅయినా బయటకు వస్తే ఆ ఇంటికి సంబంధించిన నల్లాను తొలగించబడునని తెలిపారు. ట్యాంకులు లేనివారు నల్లాలు వచ్చినప్పుడు నీటిని పట్టుకొని ఆఫ్ చేసుకోగలరన్నారు. నీరు ప్రజలకు నిత్యవసరం అని, వృధాగా పోనివ్వకూడదన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నందున ప్రజలు నీటిఎద్దడి రాకుండా చూసుకోవాలని, మోటర్లు ద్వారా నీటిని వాడుకునే ప్రజలు కూడా ఉదయం గంట సాయంత్రం గంట మాత్రమే వాడుకోవాలన్నారు. కరెంటు ఉన్నంతసేపు మోటార్లు నీటిని సరఫరా చేస్తే నీరు వృధాతోపాటు విద్యుత్ వృధాఅవుతుందన్నారు. ప్రజలు విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నిబంధనలు పాటించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## పరమ పవిత్ర త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం

*నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త*




త్రిమత ఏకైక గురువు, త్రైత ఆది కర్త, సంచలనాత్మక రచయిత, శతాధిక గ్రంథకర్త, ప్రబోధాశ్రమమును స్థాపించిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించినటువంటి 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట టౌన్‌లోని మల్లంపల్లి రోడ్, విశ్వకర్మ వీధి ప్రాంతాల్లో ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రచారం చేశారు. రాబోయే ఉగాది పండుగ గొప్పతనంను శాస్త్రబద్ధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రభోద సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఓంప్రకాష్ ఆచారి, కిరణ్ ఆచారి, రావణాచారి, విక్రమాచారి, సుదర్శన చారి, డాక్టర్ నరసయ్య, నాయి బ్రాహ్మణ, మణి, పద్మ, త్రైత శ్రీ, శశిరేఖ, రోహిణి పాల్గొన్నారు.

## జాగృతి విద్యానికేతన్‌లో స్వయంపాలన దినోత్సవం

*చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ హైస్కూల్లో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతిక పదర్శనలు నిర్వహించారు. కాగా హెచ్‌ఎంగా ఆభినయ శ్రీ, డిఈఓగా అమూల్య, ఎంఈఓగా అక్షయలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, హెచ్‌ఎం జి.గోదాదేవి, ఉపాధ్యాయినీలు శిరీష, రాధిక, గీత, కవిత, సృజన తదితరులు పాల్గొన్నారు.

## అధిక మార్కులు సాధించి ఆదర్శనంగా నిలవాలి

*చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త*

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించి జిల్లాలో ఆదర్శంగా నిలవాలని ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్‌ఎం జయ అన్నారు. పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పాఠశాలలో కలిసి చదివిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. వారందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఉప్పరపల్లి పాఠశాలకు జిల్లాలోనే తగిన గుర్తింపు ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరోసారి సత్తాచాటాలన్నారు. ముందుగా విద్యార్థులు భయాన్ని వీడి పట్టుదలతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న రైతు నాయకులు

### రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి..

### జిల్లా అధ్యక్షులుహింగే భాస్కర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో నష్టపోయిన రైతుల ను ఓదాస్తు వారి సమస్యల పట్ల తెలుసుకొని ప్రభుత్వంపై మండిపడ్డా టీ అర్ అర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలను పరిశీలించిన టి ఆర్ ఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ. వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక ఆవేదనతో, రైతులు పురుగుల మందు పట్టుకొని దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను ఆదుకోవాలని అన్నారు . అధికారులు పంట పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలించాలని సందర్భంగా అన్నారు రైతుల పాలిట శాపంగా మారిందని ఈ సందర్భంగా అన్నారు. అధికారులు యుద్ధ ప్రతిపాదికన గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 40000 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి మండల అధ్యక్షులు కొక్కు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, రైతులు సిద్దూరి మాధవరావు, ఎల్తూరి స్వామి, కర్రె రాజు, రుద్రారపు బాపు, మేకల మల్లయ్య, రేణి కుంట్ల సాగర్, సోనబోయిన మునీందర్, తాళ్ల కుమారస్వామి, జూపాక యాకూబ్, బోడ సందీప్, బోడ వెంకన్న, కోదాటి దేవేందర్ రావు, మొదలగు రైతులు ఉన్నారు



# కాన్ స్టేబుల్ గా రిటైర్డ్ అయి సంవత్సరమైనా ఇప్పటికీ బెనిఫిట్స్ రాలేదు

### బాధితుడు రిటైర్డ్ కానిస్టేబుల్ పాకాల ప్రసాద్ ఆవేదన..

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ నగరంలోని చార్ బౌలి ప్రాంతానికి చెందిన సివిల్ కాన్స్టేబుల్ పాకాల ప్రసాద్ మట్టెడ్వా పోలీస్ స్టేషన్లో గత సంవత్సరం మార్చ్ 31న కానిస్టేబుల్ గా విధులకు పదవి విరమణ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు సంవత్సర కాలమైన తనకు రావలసిన రిటైర్డ్ బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయవలసిన పెన్సషన్ బెనిఫిట్స్, జి. పి. ఫ్. ఈ ఎల్. గ్రేట్యూటీ, పెన్షన్ కమిటేషన్ నేటికీ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి మంజూరు చేసినప్పడికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పలు కారణాలతో బాధితుడికి ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకపోవడం తో కానిస్టేబుల్ ప్రసాద్ మానసిక వేదనకు గురవుతున్నట్లు తన ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవిత కాలంలో విధి నిర్వహణ లో ఉన్నప్పుడు ప్రతినెల ప్రభుత్వం వద్ద దాచిపెట్టిన డబ్బులు తమ పదవి విరమణ పొందినాకా తక్షణమే ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకపోవడం విచారకరమణి బాధితుడు వాపోతున్నాడు. తన భార్య క్యాన్సర్ పేషెంట్ చికిత్స నిమిత్తం డబ్బులు లేక, అప్పు అడిగిన ఎవ్వరు సహకరించకపోవడం, ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం కారణంగా తన భార్య తన కళ్ళముందు కొట్టుమిట్టు ఆడుతుంటే తాను ఏమి చెయ్యలేక గూడు చెదిరి, గుండె పగిలి కంట నీరుతో కాలం వెళ్ళబోస్తున్నానని వార్త తో బాధితుడు కాన్స్టేబుల్ ప్రసాద్ కన్నీటి పర్యంత మాయ్యాడు. ఇక నైనా తన కుటుంబ బాధను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తనకు రావలసిన ఇరువది ఒక్క లక్ష దెబ్బది ఒక్క వేల రూపాయలను మంజూరుచేసి నా కురుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు పరీక్షల భయాన్ని తొలగించాలి

### విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు మతిన్ మహమ్మద్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎస్సీ ఈఆర్టీ రాష్ట్ర పరిశీలకులు మతిన్ మహమ్మద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కలిసి ఎస్ ఎస్ సి పరీక్షలను విజయవంతంగా ఎలా రాయాలి, ప్రణాళికా ప్రకారము చదివి మంచి మార్కులు ఎలా సాధించాలో విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అన్ని సబ్జెక్టులను సంబంధించి ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబడుతూ విద్యార్థులకు పరీక్షల భయాన్ని తొలగించేలా పరీక్షలలో మంచి మార్కులు సాధించేలా మార్గ నిర్దేశనం చేశారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలని, ఆకర్షణీయమైన వాతావరణాన్ని కల్పించి పిల్లలందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని కోరారు. పిల్లల హక్కులకు భంగం కలగకుండా వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని, పాఠాలతో పాటు క్రీడలు, కలల విద్యను ప్రోత్సహించి అన్ని రంగాలలో ముందుండేలా తీర్చిదిద్దాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రణాళికతో పాఠ్యాంశాలను పూర్తి చేస్తూ విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు చూడాలని కోరారు. పాఠశాల గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను వినియోగించి వారిలో నైపుణ్యాలు పెంపొందించేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వాడుతూ పిల్లలతో తపనను రేకెత్తించేలా అర్థమయ్యే రీతిలో కృత్యాధార బోధన చేయాలని, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ను వాడి వారికి అర్థమయ్యేలా బోధించాలని కోరారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచి గుణాత్మక విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, హెచ్ఎం రాధిక, జనగాం బాబురావు, వీ రవీందర్, షేక్ హాసీ నూరాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటలకు పాలాభిషేకం

### పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్ .

### భారీ ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే తర్వాత మేనిఫెస్టోలో కి ఇచ్చినటువంటి హామీలను దశలవారీగా అమలు చేస్తూ డిక్లరేషన్ బిసి కుల గణన హామీ ప్రకారం కుల గణన చేపట్టిన అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలోప్రవేశపెట్టినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు రమేష్ మీడియా ద్వారా తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు






# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటాం

ప్రభాత వార్త ఎల్కతుర్తి

శ్యాసనసభ లో బీసీ 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ విద్య ఉద్యోగ అవకాశాల్లో బిల్లు తో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతూ మరో బిల్లును ప్రవేశపెట్టిన. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు కృతజ్ఞతలు తెలియ చేసినట్లు మీడియా ద్వారా ఈ సంధర్బంగా తెలిపారు తెలంగాణ ప్రభుత్వమే కుల గణన సర్వే చేసిందని సర్వే వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం సంతోషకరమన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా ఆమోదించడం తెలంగాణ చరిత్రలోనే గొప్ప అంశామని ఈ సంధర్బంగా తెలిపారు.....



# పోలీస్ కమిషనర్ ను మర్యాపూర్వకంగా కలసిన ఏసీబీ అధికారులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఏసీబీ అధికారులు డిఎస్పీ సాంబయ్య, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, ఎల్. రాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పోలీస్ కమిషనర్ పలు విషయాలపై ఏసీబీ అధికారులతో ముచ్చటించారు.

# ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలి

ప్రభాతవార్త, వరంగల్, 18 మార్చి:

రైతులు తక్కువ నీరు, అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. మంగళవారం కలెక్టరేట్లో రాష్ట్ర ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి, మొక్కజొన్న పంటల సాగుపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని, ఈ పంటలకు ఎక్కువ పెట్టుబడి చేయాల్సి వస్తుందని అన్నారు. ఆయిల్‌పామ్ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను, డ్రిప్‌ను ఇస్తుందని.. పంటను కూడా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, అదే మనమే ఆయిల్‌పామ్ సాగు చేస్తే రాబోవు రోజుల్లో ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఉద్యానవన అధికారి సంగీత లక్ష్మీ ్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కపై అసభ్య పదజాలంతో దూషిస్తూ పోస్ట్ చేసిన వారి కేసు నమోదు

ములుగు, మార్చి 18, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ యందు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి దనసరి సీతక్క పై బి.ఆర్.ఎస్.పార్టీ నాయకురాలు చింతల గీతారెడ్డి అనుచిత వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో దూషిస్తూ ఫేస్బుక్ నందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ స్వంత ఫేస్బుక్ ప్రొఫైల్ నందు ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేయగా, వెంటనే అశోక్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఓబీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ గారు స్థానిక పోలీస్ స్టేషన్ యందు పిర్యాదు చేయగా, వెంటనే రంగంలోకి దిగిన పోలీస్ యంత్రాంగం చింతల గీతారెడ్డి గారి పోస్టును చదివి, వారిపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాగు త్రాగు నీటి సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 18,ప్రభాతవార్త

నర్సంపేట ప్రాంతాల్లో వ్యవసాయ రంగానికి త్రాగునీటి వసతి పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో లేవనెత్తారు.పాఖాల సరస్సు కింద 30వేల ఎకరాల వరి పంట సాగవుతుందని చివరి ఆయకట్టు వరకు నీరు వెళ్లడానికి కాల్వ మరమత్తు చేయాలని తూముల లీకేజీ వలన 5 నుంచి 6వేల ఎకరాలకు ఉపయోగపడే నీరు వృధా పోతుందని తూముల మరమ్మత్తుకు నిధులు మంజూరు చేయాలని గతంలో ఉపముఖ్యమంత్రిని కోరగా ఆమోదం తెలిపారని ఇప్పటివరకు నిధులు మంజురు చేయాలేదన్నారు.వేసవిలో పనులు చేయడానికి వాతావరణం అనుకూలంగా ఉంటుందని వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా పట్టణంలో 70వేల మంది ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రజలకు త్రాగు నీరు అందడం లేదన్నారు.2005-06 సంవత్సరంలో నిర్మించిన ఢి ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ ద్వారా నీరు అందించేందుకు పథకం ఏర్పాటు అయిందని భగీరథ వలన ఢీ ఫ్లోరైడ్ ప్రాజెక్టును



పట్టించుకోనందున ఇప్పుడు మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకోసం పనులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.అదేవిధంగా నియోకవర్గంలో పేదప్రజల ఇళ్లపై నుండి వెలుతున్న విద్యుత్ వైర్లను తొలిగించేందుకు ప్రభుత్వాన్ని కోరారు.ఇందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాధవరెడ్డి కోరిన నిధులు మంజూరు చేసేందుకు సంబంధిత శాఖాలకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.




## యునివర్శిటీకి సురవరం పేరుపెట్టడం అభినందనీయం

నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనతో ప్రభుత్వం తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడాన్ని ఆమోదించడం అభినందనీయమని వరంగల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఏకాభిప్రాయ తీర్మాణంతో తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం గొప్ప విషయమని అదేవిధంగా భాష ప్రతిపాదికన రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాత్యాగం చేసుకున్న పొట్టి శ్రీరాములును ఇక్కడ పేరును తొలగించడం ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు యూనివర్శిటికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించడం అభినందనీయం అని అన్నారు.దీంతో పొట్టి శ్రీరాములును తక్కువ చేసినట్టు కాదని ఆయన గుర్తు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం ద్వారా చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ చట్టాన్ని 9వ షెడ్యుల్‌లో చేర్చి రిజర్వేషన్ల పెంపుదలకు బిల్లును ఆమోదించేలా కేంద్రప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.రిజర్వేషన్ల పెంపుదల కోసం అసెంబ్లీలో కనబర్చిన ఐక్యతను అన్ని రాజకీయ పార్టీలు కేంద్రం ఆమోదం తెలిపేదాకా ఇదే ఐక్యతను ప్రదర్శించి హక్కులను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి ప్రకాష్, మెడిపల్లి రాజు, కోల లింగయ్య, రాపర్తి సంపత్, జెట్టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త



స్థానిక నర్సంపేట యందు జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు స్వయంపాలన దినోత్సవం నిర్వహించగా పిల్లలు ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు వారి నైపుణ్యాన్ని బోధించడంలో ఉత్సాహం తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కాంతారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు ప్రపంచానికి అతి విలువైనది విద్య విద్యతో అనేక మార్పులు చైతన్య బాటలు మానవ జీవితంఇక ఉపయోగం ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉన్న పిల్లలు తరగతులలో తమ నైపుణ్యాన్ని భోదించడం మా ఉపాధ్యాయులందరికీ ఆనందం వ్యక్తపరుస్తూ పిల్లలు మంచి భవిష్యత్తులో ఉండాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో 45మంది విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా,ఆర్‌జెడిబి,చందన, డిఈఓ ఆర్.శ్రావణి, ఎంఈఓజి కళ్యాణి హెచ్‌ఎం పి.రిత్విక్‌లు మరియు పోడెం కాంతారావు, అరుణకుమారి, రాజేష్, వాణి, శౌరి అసంతిణ, సురేష్ కుమార్, రవీందర్ రెడ్డి, స్వామి, మల్లయ్య, స్వరూప, సుజాత, నిర్మల, పద్మ, శ్రీలత, కృష్ణయ్య, రాజమౌళి, రమేష్, న్యాయ నిర్ణీతలుగా కోడం సాంబయ్య, రవి, దివ్యలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త



ఖానాపురం మండల ఈనాడు సీనియర్ రిపోర్టర్, నర్సంపేటకు చెందిన చలిగంటి కొమురయ్య, అన్నబోయిన వినోద్ మంగళవారం మరణించగా వారి మృతదేహాలకు పూలమలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, బిట్లు మనోహర్, మెరుగు సాంబయ్య, డిష్ బాబా, పున్నం నరసింహారెడ్డి, గిరగాని రమేష్, రామగోని శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, సంగెపు తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ బిల్లు ఆమోదించడం పై హర్షం

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం పై నర్సంపేట ఆర్టీసీ డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజియన్ అసిస్టెంట్ సెక్రెటరీ ఓరుగంటి కొమ్మాలు హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణ వలన తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందని 9శాతం రిజర్వేషన్ అమలు చేస్తే మాదిగలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు.30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మందకృష్ణ మాదిగ ఎన్నో ఆటుపోట్లను ఎదురుకోని వర్గీకరణ సాధించే క్రమంలో విజయవంతంగా ముందుకు పోవడం పై మాదిగ జాతి హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 18, ప్రభాతావార్త



ఖానాపురం మండలం ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.సుదీర్ఘకాలం పత్రిక వృత్తిలో నిబద్దత కలిగిన సీనియర్ జర్నలిస్టును కోల్పోవడం బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఓడిసిఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఖానాపురం మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, పట్టణ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రెండోరోజు కొనసాగిన ఎమ్మార్పిఎస్ దీక్షలు

నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పిఎస్ నాయకులు రెండవ రోజు మంగళవారం దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకుడు బోట్ల ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రూప్-1, గ్రూప్-2,గ్రూప్-3 ప్రభుత్వ ఉద్యోగాల జీవోను వెంటనే నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణకు సహకరిస్తూ ఏబిసిడి నాలుగు గ్రూపులుగా సామాజికంగా అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్న అనంతరమే ఉద్యోగాల భర్తీకి ముందుకు సాగాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రబోయే మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ మాదిగలకు జనాభా దామశప్రకారం ఆ మంత్రివర్గంలో ఇద్దరికి చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అన్ని వర్గాలు,అన్ని పార్టీల సహకారంతో నిరంతర ఉద్యమం,దీక్షలు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి అనిల్, సీనియర్ నాయకులు బోట్ల నరేష్, మనుగొండ ప్రసాద్, అడ్డ రాజు, నల్లబెల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త

వేసవికాలం మొదలైందనందున త్రాగునీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్న నాయక్ అన్నారు.తండాలో గ్రామం మాజీ సర్పంచ్ చొరవతో ఏంజెల్ హోఫ్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఇటీవలే చేతి పంపును ఏర్పాటు చేశారు.చేతి పంపును ప్రారంభించిన అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఈ చేతి పంపు ద్వారా తండాలో కొంతవరకు నీటి ఎద్దడి తగ్గుతుందన్నారు.ఇలాంటి అవకాశాన్ని తండావాసులు వినియోగించుకోవాలన్నారు.ఇందుకు సహకరించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోడిశాల వికాస్‌గౌడ్, స్థానికులు గుగులోతు రవి, గుగులోతు లక్ష్మణ్, గుగులోతు బన్నీ, అంబోతు గోవింద,లావుడ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఏబిఎస్ఎఫ్

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త

మంత్రి సీతక్కకు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఐఏఎస్‌కు వరంగల్ జిల్లా అధికార బృందానికి ఏబిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ,గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చలికాలం సమయంలో విద్యార్థులకు వేడి నీరు అందించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ స్పందించి చలికాలంలో అన్ని గురుకుల పాఠశాలలో,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేడి నీళ్లు అందించాల్సిందిగా అధికారులకు ఆదేశించగా వరంగల్ జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని నిన్న అసెంబ్లీలో పంచాయతీ రాజ్ శాఖమంత్రివర్యులు మంత్రి సీతక్క అన్ని గురుకుల పాఠశాల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేడినీళ్లు అందించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అనడం అభినందనీయమని అన్నారు.అందుకు కృషి చేసిన మంత్రి ధనసరి సీతక్క, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదకి, జిల్లా అధికార బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు విద్యార్థులు తెలియజేశారు.



# రాష్ట్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలి

**-రెండోరోజు అంగన్వాడీల మహాధర్నా**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి18,ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయంల ఎదుట తలపెట్టిన 48గంటల మహాధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్‌లో అధికారి హల్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు బెస్త సంపూర్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్వాడిలకు కనీస వేతనం రూ.18వేలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న టిఎ, డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గత ఎన్నికల్లో అంగన్వాడి టీచర్‌లకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ నూతన జాతీయ విద్యావిధానాన్ని అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేసే విధానాన్ని విరమించుకోవాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం టీచర్‌కు రెండు లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష చెల్లించే విధంగా జీవోను సవరించి వెంటనే విడుదల చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్య లక్ష్మి, మెనూ చార్జీలు పెంచాలన్నారు. అంగన్వాడిల ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని యెడల రాబోయే కాలంలో పెత్తున పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహబిందు, సిఐటియు నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, శ్రీశైలం, వీరన్న, తిరుపతమ్మ, స్వరూప, నీల, లలిత, ధనలక్ష్మి, మంగ, శైలజ, ఉమ, వీరలక్ష్మి, జ్యోతి, పద్మ, సమ్మక్క, భద్రకాళి, సంధ్య, సలీమ, మల్లికాంబ, సరిత, రజిని, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

**-కాంగ్రెస్ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు**

**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

*మహబూబాబాద్,మార్చి18,ప్రభాతవార్త:*



బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. సోమవారం బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో కామారెడ్డి సభలో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామి మేరకు 42శాతం ఉన్న బీసీ బిల్లును ఆమోదింపజేసి మాట నిలబెట్టుకుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన చేసి స్థానిక సంస్థల్లో వాటా పెంచుతూ విద్యా, ఉపాధి పదోన్నతుల్లో బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. బిసి బిల్లును ఆమోదింపజేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్క బీసీ రుణపడి ఉంటారన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బిజెపి, వాహపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి లోక్ సభలో బిల్లును ఆమోదింపజేసేలా బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కదిరే సురేందర్, నాసర్, రాములునాయక్, ప్రవీణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అనంతుల రాజమ్మ, కుమారస్వామి, వీరస్వామి, సోమన్న, సరస్వతి, శ్యామ్‌రావు, లక్ష్మి నర్సింహరావు, పద్మ, అవేత్‌కుమార్ పటేల్, సాయికిరణ్‌నేత, సురేష్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య ప్రజలకు చేసిన సేవలు భేష్

**-సిపిఎం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య**

*మరిపెడ,మార్చి18,ప్రభాతవార్త:*



వెంకటయ్య పేద, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు వర్ణనాతీతమని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో వెంకటయ్య 3వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటయ్య మహబూబాబాద్ జిల్లా కార్యవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరించి ప్రజలకు, రైతులకు ఎనలేని సేవ చేశారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకెళ్లాలన్నారు. గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి18,ప్రభాతవార్త:*



ప్రతి మంగళవారం రైతువేదికలో నిర్వహించే రైతునేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్నలు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో వారు పాల్గొని యాసంగిలో మామిడితోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లాలోని వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించి క్రాప్ బుకింగ్, పిఎం కిసాన్, రైతుబంధు, రైతుభీమా పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, వ్యవసాయ అధికారి టెక్నికల్ కె.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాదులతో అప్రమత్తంగా ఉండాలి

*మహబూబాబాద్ టౌన్, మార్చి18,ప్రభాతవార్త:*



అసంక్రమిత వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డియం హెచ్‌వో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రవీందర్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను పర్యవేక్షించిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేలా చూడాలన్నారు. వారి డెలివరీ తేదీలను తెలియజేసి వైద్యుల వద్ద పరీక్ష చేయించాలన్నారు. అసంక్రమిత వ్యాదుల పట్టికను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలకు వైద్యులు సరైన చికిత్స అందజేసి పోషకాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపిచంద్, గీత, వాలియా, సిబ్బంది పాల్గొన్నారు.

## కురవి పశువుల సంత, తైబజార్ వేలంపాట

*కురవి,మార్చి18,ప్రభాతవార్త:*

కురవి మేజర్ గ్రామపంచాయతీలో 2025-26కు గాను పశువుల సంత, తైబజార్ వేలంపాటను మంగళవారం తహశీల్దారు అధ్యక్షతన డిఎల్‌పివో, ఎండివో ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు. ఈ వేలం పాటలో కురవికి చెందిన తరాల వీరన్న రూ.45,99,999/- లకు షీల్డ్ టెండర్ ద్వారా వేలంపాటను దక్కించుకున్నట్లు తెలిపారు.

**మహబూబాబాద్ వార్త**

## ధరావత్ రవికి మూడు సంవత్సరాల జైలుశిక్ష

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి18,ప్రభాతవార్త:*

గత 2021సంవత్సరంలో ధరావత్ భవాని పిర్యాదు మేరకు మండలంలోని గడ్డిగూడెం తండాకు చెందిన ధరావత్ రవికి బస్‌కోర్టులో మూడు సంవత్సరాల జైలుశిక్ష విదించారు. అప్పటి ఎస్సై రమేష్‌బాబు ఐపిసి 307కింద రవిపై ఎ1గా కేసు నమోదు చేయగా, ఎ2గా హుమ్లు, ఎ3గా కాంతి, ఎ4గా భూక్య లక్ష్మి, ఎ5గా భూక్య విష్ణులపై ఎస్సై నగేష్ చార్జీషీట్ దాఖలు చేశారు. అట్టి విచారణ పూర్తి అయిన తర్వాత చార్జ్‌షీట్ ఫైల్ చేసి సబ్‌కోర్టులో ట్రయాల్స్ జరిగిన తర్వాత మంగళవారం అసిస్టెంట్ సెషన్ జడ్జి సురేష్ ఎ1 ముద్దాయిగా ఉన్న ధరావత్ రవికి మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.5వేల జరిమానా విదించారు. అదేవిధంగా 498ఐపిసి సెక్షన్ కింద రెండు సంవత్సరాల జైలుశిక్ష, 2వేల జరిమానా విదించారు. మిగిలిన ముద్దాయిలు అక్కుటెల్ అయినారు. ఇట్టికేసులో ముద్దాయికి కేసు పడే విధంగా కృషిచేసిన ఏపిపిసి సంతోషిని, డి.గణేష్, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, హెడ్‌కానిస్టేబుల్ అశోక్‌రెడ్డిలను జిల్లా ఎస్పి అభినందించారు.

## వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెడుతున్న మోడీసర్కార్

**-రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు**

*బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:*



దేశంలో వ్యవసాయ రంగాన్ని బీజెపి మోడీ సర్కార్ కార్పోరేట్లకు కట్టబెడుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు అన్నారు. బయ్యారం మండలకేంద్రంలో మంగళవారం నెల్లూరి నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఏఐకెఎంఎస్ జిల్లా మూడవ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో గత 15నెలల్లో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. మోడీ మెడలు వంచిన చరిత్ర రైతులదే అన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గిస్తుందని రైతాంగానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలతో రైతంగాన్ని సంక్షోభంలోకి నెట్టి దేశంలో రైతుల ఆత్మహత్యలకు కారణమవుతుందన్నారు. నిజామాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టేబోయిన శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వర్‌రావు, మేక వీరన్న, సారిక శ్రీనివాస్, నాదెళ్ల పద్మ, కళింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రి పంపిణీ

*బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:*

బయ్యారం మండలకేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదొవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంగా వారికి మంగళవారం బయ్యారం మండల కాంట్రాక్టర్, మాజీ సర్పంచ్ కత్తి రమేష్ సేవా దృక్పథంతో పరీక్ష సామాగ్రి ప్యాడ్‌లు, పెన్నులు, పన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యులు గౌని ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయాలని పలు సూచనలు చేసి ధైర్యం చెప్పారు. పరీక్ష సామాగ్రి దాత కత్తి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణత సాదించాలన్నారు. అత్యున్నత ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేంద్రచారి, రవీందర్, రామగిరి భిక్షం, గుండు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్ సెంటర్‌ను ఖాళీ చేయమనడం సరికాదు

తొర్రూరు,మార్చి 18,ప్రభాతవార్త

తొర్రూరు పట్టణంలోని రోడ్లు,భవనాల శాఖ భవన సముదాయంలో కొనసాగుతున్న హెల్త్‌సబ్ సెంటర్ ను ఖాళీ చేయమనడం సరికాదని ఆరోగ్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం ఎదుట వైద్య,ఆరోగ్య సిబ్బంది నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా సబ్ సెంటర్ ఇన్చార్జ్,ఎంఎల్ హెచ్‌పిపి. వెన్నెల మాట్లాడుతూ 2018 నుండి పట్టణంలోని రోడ్లు,భవనాల శాఖ భవన సముదాయంలో హెల్త్‌సబ్ సెంటర్ కొనసాగుతోందని, అందుబాటులో ఉండటంవల్ల స్థానిక ప్రజలకు వైద్య,ఆరోగ్య సేవలు మెరుగ్గా అందుతున్నాయని



తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో 2 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఉప కేంద్రాన్ని పల్లె,బస్తీ దవాఖానాగా మార్చడం వల్ల వైద్య సేవలను ప్రజలకు ఆందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. గర్భిణీలు,పిల్లలకు బుధ,శనివారాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, బిపి, షుగర్ ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. నవజాత శిశువులకు,కౌమార వయసు పిల్లలకు,వృద్ధులకు ప్రత్యేక సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రోడ్లు,భవనాల శాఖ భవన సముదాయంలోనే సబ్ సెంటర్‌ను కొనసాగించాలని కోరారు. అర్ధాంతరంగా ఇక్కడి నుండి సమబ్ సెంటర్ ను మార్చాలంటే వైద్య సేవలు అందించడంలో ప్రజలకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బి. శ్రీలత ఆశా కార్యకర్తలు రేణుక, ఎం. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ట్రాక్టర్లు సీజ్,వ్యక్తులపై కేసునమోదు : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,మార్చి 18, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు శివారు ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయడంతోపాటు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మునిగలవీడు శివారు ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను సీజ్ చేయడంతోపాటు బాద్యులైన 1) ఐతే మురళి తండ్రి వెంకటనర్సు 2) బానోతు నర్సింహా తండ్రి జక్రామ్ హేమ్లా తండ 3) ఎండి సైదులు తండ్రి అల్లి సాయిలు 4) గద్దల యాకయ్య తండ్రి మల్సూర్ 5) ఎండి యాకుబ్ తండ్రి సాహబ్ హుస్సేన్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

చిన్నగూడూరు,మార్చి18,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదొవతరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, మండలానికి పేరు తీసుకరావాలన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా చదువునేర్పిన గురువులను, పుట్టిన ఊరును మర్చిపోరాదన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు రహిమాన్, సతీష్‌రెడ్డి, సుగుణాకర్, నాగేశ్వర్‌రావు, రఘుపతి, వెంకట్రాం, వెంకన్న, విమల, షమీల్, సుల్తానా, వెంకన్న, రమేష్, అబ్దుల్లా, నాగేశ్వరరావు, ప్రసాద్, శ్రీలత, మీరా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

తొర్రూరు,మార్చి 18,ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు ఆకుతోట యాకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గామపడగా ఆయనను, నాంచారి మడూరు గ్రామంలో గండు కోరమ్మ, మహమ్మద్ నబీ, మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంజలి ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంచు రాములు మృతి బాధాకరమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి, పెదగాని సోమయ్య, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, వెన్నెం సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, రామలింగం ఉపేంద్ర, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, అభిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు డీ ఏలు అందించాలి

తొర్రూరు,మార్చి 18,ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఉద్యోగులకు డీ ఏలు అందించాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎస్ టీ యూ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డీఏను విడుదల చేయాలని, 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, న్యాయబద్ధమైన బకాయిలను, దాచుకున్న సొమ్మును మాత్రమే అడుగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచికచ ఏడాదిన్నర కావస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషజ జరగకపోవడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తీర్చాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపాధ్యాయ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ప్రధారన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు హరికృష్ణా చారి, రమేష్, వెంకన్న, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభను జయప్రదం చేయండి

నరసింహుల పేట,ప్రభాతవార్త



అఖిలభారత రైతు కూలీ సంఘం మూడవ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని మండల కేంద్రంలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సంఘ జిల్లా నాయకులు కామ్రేడ్ బండేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 వరకు కామ్రేడ్ టౌన్య అధ్యక్షతన మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జాటోత్ బిక్షపతి శ్రీకాంత్ యాదగిరి నరసింహ చారి వెంకటయ్య గిరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినిలకు మోటివేషన్ తరగతులు

నెక్కొండ,మార్చి 18,ప్రభాతవార్త

నెక్కొండ కేజీబీవీ నందు అందరికీ విద్యార్థినులకు పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలని పరీక్షలలో ఎలా విజయం సాధించాలని సమయాన్ని సద్వినియోగం ఎలా చేసుకోవాలని ఎల్లప్పుడు ఆత్మవిశ్వాసం ఉండాలని మంచి స్నేహం పొందాలని గురువు దారిలో నడవాలని తల్లితండ్రుల ఆశలను వీరి ఆశయాలుగా చేసుకొని ముందుకు సాగాలనే అంశాలపై ఇంపాక్ట్ సర్టిఫికేట్ ట్రైనర్ డాక్టర్ రవిశంకర్ శ్రీరాములు ఒక గంట పాటు తరగతి నిర్వహించి విద్యార్థినులకు అవగాహన కలిగించారని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు పాల్గొని ఇంపాక్ట్ ట్రైనర్ రవిశంకర్‌ని శాలువాతో సత్కారించారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జింకల రమేష్

నరసింహుల పేట,ప్రభాతవార్త



బడుగు బలిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో బిసి బిల్లుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని 42 శాతానికి రిజర్వేషన్ పెంచడం కోసం కృషి చేసేందుకు మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకే ఖాన్ అలవాల శ్రీనివాస్ అనిల్ కుమార్ ఏరా నాగి రమేష్ దూరు యాకయ్య ఎర్ర రవి యాకన్న యాదగిరి మల్లేశం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో రఫీకి డాక్టరేట్ మహబూబాబాద్

నర్సింహులపే,ప్రభాతవార్త:



పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చర్ మరియు రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారిచే గౌరవ "డాక్టరేట్" ను అందుకున్నట్లు మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన సయ్యద్ రఫీ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు పలు సేవా కార్యక్రమాలు అందించినందుకు గాను గౌరవ డాక్టరేట్ ను అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు పలు సామాజిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుంటానానని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ఆయనను అభినందించారు.

## డిటిఎఫ్ మండల నూతన శాఖ ఏర్పాటు

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 18

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎన్నికల అధికారిగా డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మద్ది మాధవ్ ఎన్నికల పరిశీలకులు గా రాజు నెల్లికుదురు మండల అధ్యక్షులు హాజరై ఇనుగుర్తి మండల డిటిఎఫ్ నూతన మండల శాఖ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ మాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఏలు, పీఆర్సీ లు ఇవ్వడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనడం విడ్డూరంగా ఉందని వెంటనే డిఏలు, పీఆర్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో ఉద్యమం చేస్తామని తెలియజేశారు అధ్యక్షులు గా బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమూద్, ఉపాధ్యక్షులు యుగేందర్, కార్యదర్శులు రమేష్, సాగర్ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సాయికుమార్ లు ఎన్నికైనట్లు తెలిపారు

## ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం !

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 (ప్రభాతవార్త) :*
హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఏ విభాగం(సోషల్ సైన్స్) సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థుల ఆధ్వర్యంలో కళాశాల ఆడిటోరియంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్



కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ కే విజయ్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశలో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటాయని, విద్యార్థుల మనోభావాలను ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, విద్యార్థులలో సామాజిక విలువలను పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇటువంటి కార్యక్రమాలు మన మనసులో చిరకాలం నిలిచిపోతాయని మూడు సంవత్సరాలు కళాశాలలో కడిపిన మధురస్మృతులు ఎప్పుడు గుర్తుకు ఉంటాయని భవిష్యత్తులో విద్యార్థి దశలో నిర్వహించిన కార్యక్రమాలు ఎప్పుడు గుర్తుంటాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ సుచరిత పాల్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ శేషు, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ చారి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్‌కళాశాల దూరవిద్య కోఆర్డినేటర్‌గా మంజుల!

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 (ప్రభాతవార్త) :*
హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్



సైన్స్ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం(ఎస్‌డిఎల్‌సి) కోఆర్డినేటర్ గా కళాశాలలోని లెక్కల (మ్యాస్) విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ మంజులను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ నహీదా, డాక్టర్ రమేష్, డాక్టర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్‌కు వినతిపత్రం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 (ప్రభాతవార్త) :*
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో కేయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు మెరుగు సాయికుమార్ మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక మహిళా ఇంజినీరింగ్ కళాశాల 2011వ సంవత్సరంలో కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో చదివే 90విద్యార్థినులు పేద, బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థినులేనని, అందరూ కూడా సుదూర గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటూ, వివిధ కార్యక్రమాల్లో ప్రతిభను కనబరుస్తూ యూనివర్సిటీకి మంచి పేరును తీసుకొస్తున్నారన్నారు. మంచి ప్యాకేజీలతో పేరొందిన కంపెనీలలో ప్లేస్ మెంట్స్ సాధిస్తున్నారనీ కానీ 2011నుండి ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి డెవలప్మెంట్ ఫీజు పేరిట 9వేలపైబిలుకు వసూలు చేస్తున్నారనీ, కోర్సుల ఫీజులు పెంచి ప్రైవేటు యూనివర్సిటీ వలే ఫీజుల దోపిడీ చేస్తున్నారే తప్పితే వారికి కనీస అవసరాలు అయిన హాస్టల్ వసతి కల్పించుట లేదన్నారు. 14సంవత్సరాలు గడిచినా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయకపోవడం మూలంగా ఫీజుల భారంతో పాటు, రెగ్యులర్ ఫ్యాకల్టీ రిక్రూట్ కాలేదని,ఉన్నత విద్యా కోర్సులు,పరిశోధనకు సంబంధించిన విషయంలో వెనకబడిపోయిందన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలనీ, ప్రత్యేక అకడమిక్ బ్లాక్ నిర్మించాలనీ, అదేవిధంగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని లేకపోతే విద్యార్థినులతో నిర్మించే ఉద్యమ పర్యావసనాలకు యూనివర్సిటీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందనీ హెచ్చరించారు."ఈ సందర్భంగా పై సమస్యల పరిష్కారం పై సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. కార్యక్రమంలో చింతకాయల శివ, పసుపులేటి పూజ,ఉబ్బటి హరికృష్ణ, అభినయ్,నరయు,చైతన్య, నందిని, రజిని, సాయికుమార్, శివకృష్ణ, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## కేయూలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 (ప్రభాతవార్త) :*
కాకతీయ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి



పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 6వేల కోట్ల రూపాయలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం కింద 5లక్షల యువత యువకులకు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి ఆర్థిక సహకారం అందించడానికి ఈ పథకం క్రింద ప్రతి లబ్ధిదారునికి నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని, నిరుద్యోగులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టెడ కుమార్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రభుదాస్ ఉదయ్ మధు గుగులోతు శీను నరేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*నర్మెట, మార్చి 18 (ప్రభాతవార్త) :*
బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ప్రస్తుత కోఆర్డినేటర్ ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు నీరటి సుధాకర్ తండ్రి నీరటి ఆగయ్య మంగళవారం మృతి చెందగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ సుగుణాకర్ రాజు, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింత కిందిసురేష్, పట్టణ అధ్యక్షుడు నక్కల రవి, తువ్వుడి బిక్షపతి, గోపగోని రవి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.






## దీన్‌దయాళ్‌నగర్‌లో మెగా హెల్త్ క్యాంప్

*కేసముద్రం, మార్చి 18, (ప్రభాతవార్త)*
మండలంలోని దీన్‌దయాళ్‌నగర్ కాలనీలో మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ



వైద్య శిబిరంలో 138 మందికి వివిధ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు బిపి, షుగర్ టెస్టులు కూడా చే ... జరిగిందని మేనేజర్ బి రమేష్ తెలిపారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రోగ్రాం అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇలాంటి మెగా హెల్త్ క్యాంపులను పేద కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య, మానసిక సంబంధ వ్యాధులకు కౌన్సిలింగ్ కొరకు సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. సంబంధిత కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రవణ్, శ్రీకాంత్, ఎఎన్ఎం సుప్రజ, ఆశ వర్కర్ పూలమ్మ, ఓఆర్‌డబ్ల్యుఒలు మానస, రమాదేవి, సరోజ, చిట్టమ్మ, విజయ పాల్గొన్నారు.

## కేసముద్రం హైస్కూల్‌లో విద్యార్థుల సందడి

### ఒకేరోజు వీడ్కోలు-వార్షికోత్సవ వేడుకలు

*కేసముద్రం, మార్చి 18, (ప్రభాతవార్త)*
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల కార్యకలాపాలతో మంగళవారం సందడి నెలకొంది. ఆరోజు ఉదయం పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ కార్యక్రమం నిర్వహించగా అదేరోజు మధ్యాహ్నం వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం కనిపించింది. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మీఓ



కాలేరు యాదగిరి, పాఠశాల హెచ్ఎం బి రాజులు మాట్లాడుతూ విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేసారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు పడుతున్న శ్రమను గుర్తించి విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. పాఠశాలలో ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయుల విజయానికి సంకేతమన్నారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మరో అతిథిగా పాల్గొన్న రావుల మురళి మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో తాళ్లపూసపల్లి హెచ్ఎం కనకయ్య, దాత నాగరాజు, గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 21న గూడూరు అంగడి లీజు

*గూడూరు, మార్చి 18, (ప్రభాతవార్త)*
గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు సంత గత సంవత్సరపు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న క్రమంలో తిరిగి ఈ ఆర్థిక సంవత్సరానికి సంతను లీజుకు ఇచ్చేందుకు ఈనెల 21 పెసా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి శ్వేత, పంచాయతి కార్యదర్శి అశోక్ తెలిపారు. గత సంవత్సరపు సంత లీజు ఈనెల 31 వరకు పూర్తవుతుందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంతను లీజుకు ఇచ్చేందుకు గ్రామసభ నిర్వహణ తేదీని పెసా కమిటీ నిర్ణయించి తీర్మానించిందని తెలిపారు. ఆసక్తి గల గ్రామపంచాయతి పరిధిలోని స్థిర నివాసులైన గిరిజనులు గ్రామపంచాయతి రూపొందించిన నిబంధనలను అనుసరించి లీజు పొందవచ్చని, 21న ఉదయం 11 గంటలకు జరిగే గ్రామసభలో పాల్గొనాలని వారు కోరారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలి

### అదనపు కలెక్టర్, గ్రంథాలయ పర్సన్ ఇంచార్జీ సంధ్యారాణి

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 18 ప్రభాతవార్త:*

జిల్లాలోని గ్రంథాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్, గ్రంథాలయ పరిసరి ఇంచార్జ్ జి సంధ్యారాణి సూచించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రంథాల!!య పర్సన్ ఇంచార్జీ, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కమిటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో కమిటీ లు సభ్యులు 20252026 సంవత్సరానికి బడ్జెట్ ప్రణాళిక, అంచనాలను ఆమోదం పై పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, గ్రంథాలయ పర్సన్ ఇంచార్జీ జి.సంధ్యరాణి మాట్లాడుతూ... జిల్లాలోని 16 గ్రంథాలయాల అభివృద్ధి అవి పని చేస్తున్న తీరు కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు.ఈ సర్వ సభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శశుజాదేవి జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పంచాయితీ శాఖ అధికారి కల్పన, వయోజన విద్యాశాఖ అధికారి రమేష్ రెడ్డి, అదనపు పౌర సంబంధాల అధికారి ప్రేమలత జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## "పది" పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 41కేంద్ద్రాల ఏర్పాటు

- పరీక్షలకు 6238 మంది విద్యార్థులు
- కట్టుదిట్టంగా పరీక్షలను నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21నుంచి ఏప్రిల్ 4వరకు జరిగే పది పరీక్షలకు 41సెంటర్లలో బాలురు 2,996, బాలికలు 3,242లతో కలిపి మొత్తం 6,238మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున 41 సిట్టింగ్ స్క్వాడ్ లు, 41చీఫ్ సూపరింటెండెంట్ లు, 41డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. ప్రతీపరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు రెండు బృందాలుగా, ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున, ఆ ఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యాశాఖ



నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.

**- పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటు..:**

పరీక్షకేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతీసెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీపరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్‌లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు సరిపడా అందుబాటులో ఉండాలని తెలిపారు.

**- సీసీకెమెరాల ఏర్పాటుతో జాగ్రత్త చర్యలు..:**

పరీక్షరాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతీవిద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా మాల్‌ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్‌ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు పోస్టల్ అధికారులు చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివృత్తికి 6304062768 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. అలాగే ఈ కంట్రోల్ రూం నంబర్ బ్యానర్ ను ప్రతి పరీక్ష కేంద్రం గేటుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యూమెంట్ రైటర్స్ తో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఎర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని సూచించారు.



ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశం కల్పించిందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి



31 వరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్ లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్‌అర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించారని, అలాంటి వారికి కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎస్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ కొరకు ఎదురు చూస్తున్నారని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 26.8.2020న ఎల్ ఆర్ ఎస్ కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్ కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909 మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధికారులు విచారణ చేయనున్నారని అన్నారు. ఈ సందర్భంగా లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యూమెంట్ రైటర్లు సిటిజన్ లాగిన్ లో సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తున్నాయని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్త, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిపిఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యూమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

*దుగ్గొండి, మార్చి 18, ప్రభాతవార్త*

మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్ట్రర్,ఓపి గది, రోజువారి సేవలు,ఫార్మసిస్ట్ గది, పరీక్షల గదిని మాతాశిశు సంరక్షణ వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యము సేవలు అందించాలన్నారు. అనంతరం మల్లంపల్లి పల్లెదావఖానలో జాతీయ నాణ్యత హామీ ప్రణాళికలను పరిశీలించారు. జిల్లా జాతీయ ప్రణాళిక ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ అరుణ్‌జిత్, డాక్టర్ ఇక్బాల్, కేంద్ర బృందం ప్రత్యక్ష ప్రసారంను ఈక్విస్ క్వాలిటీ మేనేజర్ అనిల్ కుమార్, డిపిఎం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ అర్చన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కుష్టివ్యాధి నిర్మూలన,అంధత్వము, పోలీయో నివారణ బోధకాలు, నులి పురుగుల మలేరియా, డెంగ్యూ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ భరత్‌కుమార్, సిహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ సాంబయ్య, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహమాన్, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, రమ పాల్గొన్నారు.



## నవనేంద్రియ నామ్ నయనం ప్రధానం

**-డాక్టర్ గుగులోతు రవి**

మరిపెడ,మార్చి18,(ప్రభాతవార్త):



ప్రతి వ్యక్తి అవయవాల్లోకెల్లా కండ్లు అతి ప్రధానమైనవని వాటిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిదని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో స్థానిక రెసిడెన్షియల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్, గురుకులం, తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవి పాఠశాలల్లో చదువుతున్న 22మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దృష్టిలోపం రాకుండా ఆకుకూరలు, పండ్లు, పాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దృష్టిలోపం ఉంటే వెంటనే అద్దాలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓసి స్వరూప, డాక్టర్లు సౌజన్య, వెంకన్న, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఠానునాయక్ స్పూర్తితో ఉద్యమించాలి

మరిపెడ,మార్చి18,(ప్రభాతవార్త):

ఠానునాయక్ స్పూర్తితో నేటి యువత ఉద్యమించి ముందుకెళ్లాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండెపూడి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత గిరిజనుల హక్కుల కోసం, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి ఠానునాయక్ గడగడలాడించారని అన్నారు. మార్చి 20న ఠానునాయక్ 76వ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, రమేష్‌నాయక్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

మరిపెడ,మార్చి18,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి కార్యాలయంలో ఎన్నో ఏండ్లుగా మల్టీ పర్పస్ వర్కర్‌గా విధులు నిర్వహించిన అక్కనపల్లి లక్ష్మయ్య(45)అనారోగ్యంతో మృతిచెందారని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొత్తపల్లి రవి అన్నారు. లక్ష్మయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మయ్య కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. టిఎల్‌పిఎ నుండి ప్రభుత్వ సహాయం చేయాలన్నారు. చాలీచాలని వేతనాలతో లక్ష్మయ్య మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాడన్నారు. మున్సిపల్ కార్మికులందరికి పి.ఎఫ్, ఈఎస్ఐ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఆయన వెంట బిక్షం, నాగన్న, సురేష్, రాంలాల్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

కురవి,మార్చి18,(ప్రభాతవార్త):



రాష్ట్రీయ బాల స్వాస్థ్య ఆర్‌బిఎస్‌కె డోర్నకల్ టీం బి ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు డాక్టర్లు సురేందర్, సుమతిలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 17 నుండి 28వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 6నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంటి నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 72మంది విద్యార్థులకు సూక్ష్మ కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించామని అందులో భాగంగానే మొదటి విడుతగా 35మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్ సోని, ఫార్మాసిస్ట్ ఎం.సౌమ్యకుమారి, ఏఎన్ఎంలు సునిత, లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి

**-కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి**

మరిపెడ,మార్చి18,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట తప్పని, మడమ తిప్పని ప్రజా నాయకుడని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42శాతం అమలు చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం ఎదుట సిఎం రేవంత్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్‌ల చిత్రపటాలకు పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దీన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం, బిసిలకు 42శాతం రిజర్వేషన్‌పై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసి ఆమోదించడం అభినందనీయం అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందడంతో ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా దశలవారిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపార్టీ నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, మైనార్టీ నాయకులు అప్సర్, గుగులోతు రవి, గంధసిరి బిక్షపతిగౌడ్, అలువాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్

నెక్కొండ, మార్చి 18, (ప్రభాతవార్త



నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామం రేకుల తండకి చెందిన బాదావత్ చంద్రశేఖర్ బిందుల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గైల్కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమన్న, వెంకటేష్, బోడ్డుపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన డీసీపీ

జనగామ టౌన్, మార్చి18 (ప్రభాతవార్త :



రోజు రోజుకు పెరిగిపోతున్న ఎండల దృష్ట్యా వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలోగల కంట్రోల్‌రూం వద్ద జనగామ పోలీస్‌వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డీసీపీ రాజమహేంద్రనాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు ఎండల నుంచి రక్షణకోసం హెల్మెట్లు, కూలింగ్ కళ్లద్దాలను అందచేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ పెరుగుతున్న ఎండలపట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని, జనగామ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సద్వినియోగంచేసుకోవాలని, ఎండాకాలం పూర్తయ్యేంత వరకు చలివేంద్రం కొనసాగుతుందని డీసీపీ సూచించారు. కార్యక్రమంలో జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

చెన్నారావుపేట, మార్చి 18, (ప్రభాతవార్త



విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకుంటున్నామని నర్సంపేట విద్యుత్ శాఖ డీఈఈ తిరుపతి అన్నారు. మండలంలోని లింగాపురం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్నటువంటి విద్యుత్ అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం చర్యలు చేపట్టారు. లోడ్‌ను తగ్గించి మరో వంద కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ పనుల నిర్వహణను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా రైతులు పంట పొలాలను కాపాడుకునేందుకు వ్యవసాయ బావులపై ఆధారపడి ఉంటారన్నారు. ఈ క్రమంలో విద్యుత్ సమస్యలు ఏర్పాడుతాయన్నారు. దీనిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఏడీఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ జోగనంద్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడులు పంపిణి

గార్ల, మార్చి18 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గోపాల పురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లలో దాతలు 10వ తరగతి విద్యార్థులకు వేర్వేరు కార్యక్రమాలలో పరీక్షప్యాడులు అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో దాతలు గంజి రాంబాబు, బిక్షపతిలు పాల్గొని పెన్సిల్, జామెట్రిబాక్సు, పరీక్షప్యాడులను అందజేశారు. గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు దుర్గారావు, ఉపేందర్, కోటేశ్వరావు, నవీన్, శంకర్, సింహాద్రి, వేణు, ప్రవీణ్,లు విద్యార్థులకు పరీక్షప్యాడులు అందజేశారు. విద్యార్థులు అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివి ఎటువంటి ఆందోళనలు చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ మార్కులు సంపాదించాలని వక్తలు మాట్లాడి సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ గుడి రాంప్రసాద్, ఎడ్లఅప్పయ్య, యువిడిఎస్ రత్నకుమార్, టిఎస్ టిటిఎఫ్ గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ, ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం నాగేశ్వరావు, టి.మంజుల, సురేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కుమారస్వామి, రజిని, అశ్విని, లావణ్య, మంగయ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

## రోజువారి కార్మికులకు గెజిట్ ప్రకారమే వేతనాలు చెల్లించాలి

గార్ల, మార్చి18 (ప్రభాతవార్త):

ఆశ్రమపాఠశాలలో పనిచేస్తున్న రోజువారి కార్మికులకు జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారమే వేతనాలను చెల్లించాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమపాఠశాలలు, హాస్టల్‌డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్రపిలుపులో భాగంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతు చేపట్టిన సమ్మె మంగళవారానికి రెండవరోజుకు చేరుకుంది. ఆయన సమ్మెశిభిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపి మాట్లాడుతు గతప్రభుత్వం తెచ్చిన 64వజీఓతో వేతనాలు తగ్గి గత 30సంవత్సరాలుగా పనిచేస్తున్న రోజువారి కార్మికులు తీవ్రంగా నష్టపోతు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు వస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి సమ్మెశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈసమ్మెలో బి.వీరన్న, సత్యం, నరసింహరావు, శోభారాణి, లక్ష్మీ, సూరమ్మ, తిరుపతమ్మ, నవీన్, రమణ, తదితరులున్నారు.

## హత్య కేసులో మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ హరిబాబు అరెస్ట్

*భూపాలపల్లి క్రైమ్, మార్చి 18, ప్రభాతవార్త:*



గత నెల జిల్లా కేంద్రంలో జరిగిన సామాజిక కార్యకర్త నాగవల్లి రాజలింగమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడైన కొత్త హరిబాబును భూపాలపల్లి పోలీస్లు అరెస్ట్ చేశారు. హత్య జరిగిన రోజు నుండి హరిబాబు పారిపోవడానికి సహకరించిన ములుగు జిల్లాకు చెందిన వట్టే రమణయ్య, రమ అనే ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినారు. ఈ అరెస్టు నిమిత్తమై భూపాల వెళ్లి పోలీసులు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఢిల్లీ జైపూర్ ఆగ్రా తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి చివరికి నిందితుని ఆచూకీ తెలుసుకొని పోలీసులు అరెస్ట్ చేశారు, ఇప్పటికే అరెస్టు అయిన నిందితులను మరల పోలీస్ కస్టడీకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి తదుపరి చర్య తీసుకోబడుతుందని భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

### బి ఎం ఎస్ ఆధ్వర్యంలో నిరసన

*భూపాలపల్లి, మార్చి 18, ప్రభాత వార్త*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ స్కిల్డ్ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతం, సామాజిక భద్రత కల్పించాలని, అసంఘటిత రంగానికి తగినన్ని నిధులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, బ్రాంచి ఉపాధ్యక్షులు వి.సుజెందర్ బ్రాంచి కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, రాసాకట్ల నర్సింగరావు, పాండ్రాల మల్లయ్య, కేంద్రకమిటి నాయకులు, రఘుపతి రెడ్డి, కొత్తూరి మల్లేష్, రాజు ముదిరాజ్, తాంద్ర మొగిలి, బిక్షపతి, సురేష్, పసుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణ బిల్లు చారిత్రాత్మక విజయం

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి.

*చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త :*



దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ ల వర్గీకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం చారిత్రాత్మక విజయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభాత వార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. అదే తరహాలో దశాబ్దాల కాలంగా రిజర్వేషన్లకు దూరమై ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరంగా ఉన్న ఎస్సీలకు కాంగ్రెస్ ప్రభుత్వంతో న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆంధ్ర వలస పాలనలో తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ కనబరిచి ఎస్సీల వర్గీకరణ కోసం అన్ని పార్టీలను ఐక్యం చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం ఎస్సీ కులస్తుల పూర్వజన్మ సుకృతం అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఎ లాంటి షరతులు విధించకుండా పార్లమెంటు ఆమోదం తెలపాలని కోరారు. ఎందుకు సహకరించిన ప్రతిపక్షాలకు, సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ఈ సందర్భంగా ఒట్ల రవి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

*రేగొండ, మార్చి 18 ప్రభాతవార్త :*



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు అన్నారు. మంగళవారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల, జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ మండల నాయకులు, దామరంచపల్లి వాస్తవ్యులు మొట్ట కిరణ్ పటేల్ పరీక్ష సామాగ్రి ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావులు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, చాక్ మార్లు, రబ్బర్లు పంపించేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రేపటి పౌరులని అన్నారు. బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. భయపడకుండా పరీక్షలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తి వినోద ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల బిక్షపతి, కోటంచ ఆలయ డైరెక్టర్ కోలేపాక సాంబయ్య, నాయకులు మంద శివ, చింతల బిక్షపతి, బండారి రవీందర్, సంతోష్, వైనాల ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, కుమారస్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు పొనుగంటి వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం

*రేగొండ, మార్చి 18 ప్రభాతవార్త :*



వాళ్లంతా రోజు కలిసి ఆటోలు నడుపుకుంటున్నారు. ఎవరికి ఆపద వచ్చినా అందరూ పాలుపంచుకుంటున్నారు. మిత్రుల కలిసిమెలిసి ఉంటూ కష్టాల్లో సుఖాల్లో తోడుగా ఉంటున్నారు. మండలంలోని శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యుడైన ఇట్టవేన నవీన్ తండ్రి మృతిచెందగా ఆయన కుటుంబానికి 20వేల ఆర్థిక సాయం అందజేశారు. తండ్రి చనిపోయిన బాధలో ఉన్న నవీన్ ను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, క్యాషియర్ మార్క కమలాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

*చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణు లు సంబరాలు జరుపు కున్నారు. బాణాసంచ పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టి బీసీ, మైనార్టీ నిరుద్యో గ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఆయాంలో దళిత బంధు పేరుతో నిరుద్యోగులను , ఎస్సీ కులాలను దగా చేశారని ఆరోపించారు. అర్హులైన నిరుద్యో గులు, కులవృత్తుల వాళ్లు, రుణాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పించే రుణాలను బద్వినియోగం చేసుకోని ఆర్థికంగా బలపడాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎస్సీఆర్టీ పరిశీలకు లు

*చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎస్సీ ఆర్టి పరిశీలకుల బృందం మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఎస్ సి ఆర్ టి పరిశీలకులు రాంబాబు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే లక్ష్మణ్ బృందం పాఠశాలను సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు. ప్రధానంగా ఫార్మేటివ్ అసెస్మెంట్ , సమ్మేటివ్ అసెస్మెంట్, ఉపాధ్యాయుల డైరీ లు, విద్యార్థుల పర్ఫార్మెన్స్ కు సంబంధించి ఎల్ఐపి బేస్ లైన్ టెస్ట్, మిడ్లైన్ టెస్ట్ కు సంబంధించిన రికార్డు లను పరిశీలించారు. అలాగే ఎస్ఎస్సి ప్రీ ఫైనల్ రిజల్ట్, యాక్షన్ ప్లాన్, ఎస్ఎస్సి గ్రేడింగ్ రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తర్వాత గ్రూపులుగా విభజించి, వారి విద్యాసామర్థ్యాలను పెంపొందించేందు కోసం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కోడే పాక రఘుపతి, ఇంచార్జ ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, బొమ్మ రాజమోళి, సాంబారు రామనారాయణ, ఉస్మాన్ అలీ, శంకర్, శ్రీనివాస్, నీలిమారెడ్డి, సరళ దేవి, విజయలక్ష్మి మ్మ, కల్పన, సుజాత, మోనిక, సిఆర్పి రాజు విద్యార్థులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి

*గణపురం మార్చి 18 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దళిత ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని అగ్ర కులస్తులకు పెద్దపీట వేసిందని దళితులను సేవకులుగా చూసిన నీచమైన పార్టీ కాంగ్రెస్ పార్టీఅని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో దళిత నాయకులకు సరైన గౌరవం లేదని, ఇప్పటివరకు మాదిగ కులస్తులకు ఒక్క మంత్రి పదవిని కూడా ఇవ్వకుండా దళితులను అవమానించిందని ఆయన అన్నారు.దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా మాట్లాడింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని, ఈ సస్పెన్షన్ అక్రమం, అన్యాయం అని అన్నారు. సభ సంప్రదాయాలు ఎక్కడ కూడానూ ఉల్లంగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షి గా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని అదే విదంగా దళితులపట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లడింది కాంగ్రెస్ పార్టి అని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇంకా మా బిఅర్ఎస్ పార్టి మిద ఏడవడం ఎందుకని ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి మెము ఇంకా ప్రతిపక్షాల్లోనే ఉన్నామనే భ్రమలో కాంగ్రెస్ పార్టి ఉందని వారు విమర్శించారు. అలాగె జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఆయన ఏత్తివేయాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబంకు ఆర్థిక సహాయం

*మహాముత్తారం, మార్చి 18, ప్రభాతవార్త*



మ్తహాముత్తారం మండలంలోని స్థంభంపల్లి (పీపీ) గ్రామానికి చెందిన బౌత్ రాజు అనారోగ్యంతో మృతి చెందగా బాధితుని కుటుంబంను ప్రజా సేవకుడు, ఆర్ఎంపీ, యూత్ కాంగ్రెస్ నాయకుడు మంద జనార్దన్ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.2000ల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పరకాల మార్చి 18 (ప్రభాత వార్త)

విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన బాధితులను మాజీ శాసనసభ్యుడు చల్ల ధర్మారెడ్డి పరామర్శించారు. పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో రేణుకుంట్ల కుమారస్వామి(ధర్మ),సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు.సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి



తెలుసుకున్నారు.ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు,నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం,రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ వాపోయారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.పరకాల తహసీల్దార్ కు ఫోన్ లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం,నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు.భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందివ్వాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు**

పరకాల మార్చి 18 (ప్రభాత వార్త)

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పరకాల బస్ స్టేషన్ ఆవరణలో శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చలి




వేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాల బస్టాండ్ కు చుట్టుపక్కల మండలాల ప్రజలు నిత్యం విద్య వ్యాపార అవసరాల నిమిత్తం రవాణా చేస్తుంటారని , వేసవికాలం దృష్ట్యా ప్రజల దహర్తి తీర్చడానికి మా వంతు సహాయంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల పట్టణానికి చెందిన వైశ్య మిత్రులు అరుణ ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ , సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు , సంజయ్ మెడికల్స్ యజమాని నాగబండి సంజయ్ ,గంగా వాటర్ ప్లాంట్ యజ మాని ఇమ్మడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఏర్పాటు చేసిన ట్లు చెప్పారు. మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో తమ వంతు సహాయంగా పరకాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులకు ప్రజలకు చల్లని నీళ్లను అందించాలనే ఉద్దేశంతో మార్చి మాసం నుండి మే ఎండాకాలం పూర్తయ్యే వరకు చలివేంద్రమును నిర్వహిస్తామని పేర్కొన్నారు. చలివేన్ద్రం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ప్రజల సహాయ సహకారాలతో దేవుని అనుగ్రహంతో రాబోయే కాలంలో మరింత ప్రజాసేవ చేయడానికి కృత నిశ్చయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బస్ డిపో ఎస్ టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్,సి ఆర్ సి. తిరుపతి, గ్రామీణ బస్సు ఆఫీసర్ సదానందం బస్ డ్రైవర్లు ,కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన మున్సిపల్ కమిషనర్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలంను కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయి ఐ.ఏ.ఎస్. మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ముగిసిన ఎర్రగట్టు జాతర

**ఆలయాలకు చేరుకున్న విగ్రహ మూర్తుల ప్రతిమలు,**

**ఐదు రోజులపాటు దిగ్విజయంగా జాతర నిర్వహణ,**

**లక్ష మంది భక్తు లకు స్వామివారి దర్శనం.**

హసన్ పర్తి, మార్చి 18, ప్రభాతవార్త.

హసన్ పర్తి, భీమారం గ్రామాల సంయుక్త నిర్వహణలో హోలీ పర్వదినాన ప్రారంభమైన, శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. మంగళవారం చివరి రోజు కావడంతో ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకొనుటకు వేచి ఉన్నారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఉత్సవమూర్తులైన శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగ విగ్రహ ప్రతిమలను, ఆయా గ్రామాల రథాలపై కి చేర్చి ఊరేగింపుగా గ్రామాలకు తరలించారు. విగ్రహ ప్రతిమలు జాతర నుంచి వెళ్లినప్పటికీ భక్తులు స్వయంభు విగ్రహాలను దర్శించుకొనుటకు క్యూలైన్లో వేచి ఉన్నారు.ఐదు రోజులపాటు దిగ్విజయంగా జాతర నిర్వహణ....హోలీ పర్వదినం నుంచి మొదలుకొని మంగళవారం వరకు ఐదు రోజులపాటు, ఆలయ నిర్వహణ అధికారి వెంకట్రావు నిర్వహణలో, ఉత్సవ కమిటీ చైర్మన్ అరెల్లి వెంకటస్వామి, సభ్యులైన కనపర్తి రాజు, శీలం రమేష్, పోతరాజు శ్యామల ప్రభాకర్, చింతల రమేష్ యాదవ్, కొండమీది సంతోష్, మానుపాటి విజేందర్, అట్టి కం శ్రీనాథ్, చాగంటి సదానందం, తోట శ్రీనివాస్, సంఘాల శ్రవణ్ కుమార్, బిగుల్లా సురేష్ లు అనునిత్యం ఆలయ ప్రాంగణంలో ఉండే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా పర్యవేక్షించారు. వేసవికాలం కావడంతో త్రాగునీటి సరఫరా, వైద్య శిబిరాల నిర్వహణ, విశ్వక్సేన సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా, భక్తులను ఏక మార్గంలో పంపించుటకు సహకరించారు. దీంతో ఐదు రోజులపాటు జాతరను దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందని చైర్మన్ వెంకటస్వామి తెలిపారు.లక్షమంది దర్శించుకున్నట్లు అంచనా...... శ్రీ ఎరగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తం తో పాటు కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం తదితర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున సుమారు లక్ష మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు సూత్రప్రాయంగా చెప్పారు. ఈ సంవత్సరము సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ ఉండకపోవడంతో భక్తులు అధిక సంఖ్యలో జాతరకు వచ్చినట్లు వారు అంచనా వేస్తున్నారు. ఐదు రోజులపాటు జాతర నిర్వహణలో సేవలు చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటస్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.







## బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ని వెంటనే తొలగించాలి

**ఆరేగంటి నాగరాజు గౌడ్ బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

మార్చి 18, ప్రభాతవార్త బాలసముద్రం :



76 సంవత్సరాల కురువృద్ధుడైన బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఇంకా విధులు నిర్వర్తించడం విడ్డూరంగా ఉందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ నాగరాజు విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేటికీ కూడా ఆంధ్ర వారి పెత్తనం కొనసాగుతుందని అన్నారు. వరంగల్లో ఉన్నటువంటి బీసీ స్టడీ సర్కిల్లో కురవృద్ధుడు అయినటువంటి 76 సంవత్సరాలు కలిగిన డైరెక్టర్ విధులు నిర్వహించడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. పెన్షన్ పొందుతూ కూడా డైరెక్టర్ గా కొనసాగడం ఏంటి అన్నారు. నిరుద్యోగుల పొట్ట కొడుతున్నటువంటి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా ఉంటూ నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదని, వారికి సరైనటువంటి శిక్షణ ఇవ్వకుండా బీసీ స్టడీ సర్కిల్ ను బ్రస్టుపట్టించే విధంగా ముందుకు పోతున్నటువంటి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ను వెంటనే తొలగించి నిరుద్యోగ యువతకి అవకాశాన్ని కల్పించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు. మంచి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఆసరాగా నిలిచి, నిరుద్యోగుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ను తొలగించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడికి కూడా వెనుకాడేది లేదని చెప్పి హెచ్చరించారు.

## ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రధాత డా. బిఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులచే ధూం ధాం కార్యక్రమం అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ అన్నారు. ఈ వాల్ పోస్టర్ ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రణవ్ బాబు ని తప్పకుండా రావాలని ఆహ్వానించామని రామంచ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా రామంచ భరత్ మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించినప్పుడే మన రాజ్యాంగాన్ని గౌరవించినట్టు, ఆత్మగౌరవం వర్ధిల్లుతుందని, ఈ అంశంపై పార్లమెంట్ లో మాట్లాడి కరెన్సీ నోట్లపై ముద్రించుటకు కృషి చేయాలని, మార్చి 10 నుండి జరుగు పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మాట్లాడి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. మార్చి 26న జరుగు ధూం ధాం సభకు రాజ్యసభ పార్లమెంటు సభ్యులు, రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొనాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అధ్యక్షులు కిరణ్, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన జైలు పర్యవేక్షణాధికారి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్ ని కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి . విజయ డేని మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.జైలు సూపరింటెండెంట్ వెంట జైలర్ రమేష్ వున్నారు.